Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శుక్రవారం, జూన్ 6, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## నేడు హైదరాబాద్‌కు కేటీఆర్



హైదరాబాద్: గత నెల 27న విదేశీ పర్యటనకు వెళ్లిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. శుక్రవారం హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. 'ఫార్ములా-ఈ'రేస్‌కు సంబంధించి మే 28న విచారణకు రావాల్సిందిగా కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇవ్వగా, తాను విదేశీ పర్యటన అనంతరం హాజరవుతానంటూ ఆయన లేఖ రాసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నెల మూడో వారంలో కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరయ్యే అవకాశమున్నట్లు తెలిసింది. కాగా, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అస్వస్థతకు గురైన నేపథ్యంలో కేటీఆర్ తన అమెరికా పర్యటనను కుదించుకున్నారు. ఆయన భారత కాలమానం ప్రకారం శుక్రవారం ఉదయం బయల్దేరతారు. గోపీనాథ్ కుటుంబసభ్యులతో పాటు హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రి వైద్యులతో కేటీఆర్ ఫోన్‌లో మాట్లాడారు.



## నేడు పీసీ ఘోష్ కమిషన్ ముందుకు ఈటల

కాళేశ్వరం బరాజ్‌ల నిర్మాణంలో పాత్రపై ప్రశ్నించే అవకాశం

పార్టీ మారడంతో ఈటల వాంగ్మూలంపై సర్వత్రా ఆసక్తి

9న హరీశ్‌రావు, 11న కేసీఆర్‌ను విచారించనున్న కమిషన్





## పేదలను కొట్టి పెద్దలకు భూములు

పెద్ద ధన్వాడలో రైతులపై కేసులు, అరెస్టులు దుర్మార్గం

బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు మండిపాటు

# ఉద్యోగులకు 2 డీఏలు

తక్షణమే ఒకటి చెల్లింపు.. 6 నెలల తర్వాత రెండో డీఏ.. మళ్లీ జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో మెడికల్ ఇన్‌వ్యాలిడేషన్ కమిటీలు

ఉద్యోగులకు వైద్య సదుపాయం కోసం ట్రస్ట్ .. ప్రతి నెలా రూ. 700 కోట్ల మేర ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపు

సచివాలయంలో 12.5% నాన్ సెక్రటేరియట్ సర్వీసెస్ కోటా .. అంగన్‌వాడీల పదవీవిరమణ ప్రయోజనం 2 లక్షలకు పెంపు

ఎన్నికల్లో బదిలీ అయిన ఉద్యోగులు తిరిగి సొంత స్థానాలకు బదిలీ .. హామ్ విధానంలో రాష్ట్రంలోని అన్ని రోడ్ల అభివృద్ధి

కేంద్ర, రాష్ట్రాల భాగస్వామ్యంతో మెట్రో రైలు విస్తరణ .. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ భేటీలో కీలక నిర్ణయాలు

వివరాలు వెల్లడించిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొన్నం, పొంగులేటి





హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2 డీఏలు (కరువు భత్యం) చెల్లించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. 2023 జనవరి 1 నుంచి బకాయి ఉన్న డీఏలలో ఒక డీఏను తక్షణమే చెల్లించాలని నిర్ణయించింది. నాటి నుంచి ఇప్పటివరకు చెల్లించాల్సిన డీఏ బకాయిలను 28 వాయిదాల్లో చెల్లించనుంది. ఇక మరో డీఏను 6 నెలల తర్వాత చెల్లించనుంది. వచ్చే ఏప్రిల్‌లో దీనిపై ప్రకటన చేయనుంది. ఉద్యోగులకు 5 పెండింగ్ డీఏలను ప్రభుత్వం చెల్లించాల్సి ఉండగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ప్రస్తుతానికి రెండు డీఏలపైనే కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో సమావేశమైన మంత్రివర్గం ఈ మేరకు పలు అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకుంది. సాయంత్రం 4:30 నుంచి రాత్రి 9:30 గంటల వరకు జరిగిన ఈ సమావేశంలో ఉద్యోగులకు సంబంధించిన అపరిష్కృత సమస్యలపై విస్తృతంగా చర్చించి సానుకూల నిర్ణయాలు తీసుకుంది. ఉద్యోగుల సమస్యలపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘానికి నేతృత్వం వహించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. మంత్రివర్గ సమావేశం అనంతరం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో కలిసి సచివాలయంలో విలేకరులకు వివరాలను వెల్లడించారు.

### ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘ చర్చ..

ఉద్యోగ సంఘాలతో జరిపిన చర్చల వివరాలను డిప్యూటీ సీఎం భట్టి కేబినెట్‌కు నివేదించారు. ఉద్యోగుల డిమాండ్లపై మే 6న ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారుల కమిటీ తమ నివేదికను

(మిగతా 2వ పేజీలో)



## రఫేల్ బాడీ.. హైదరాబాద్‌లో తయారీ

టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్, రఫేల్ మాతృసంస్థ డసో మధ్య ఒప్పందం

హైదరాబాద్‌లో అత్యాధునిక తయారీ ప్లాంట్ ఏర్పాటుకు అంగీకారం

ఏడాదికి రెండు ఫ్యూజ్‌లేజ్‌ల తయారీ

ఫ్రాన్స్ వెలుపల రఫేల్ విడిభాగాల తయారీ ఇదే తొలిసారి

హైదరాబాద్: ఆపరేషన్ సిందూర్ త ర్వా త భారత డిఫెన్స్ రంగంలో పెద్ద మార్పులు వస్తున్నాయి. ఇప్పటికే అనేక దేశాల నుంచి ఇండియన్ డిఫెన్స్ సంస్థలకు ఆర్డర్లు వస్తుండగా రఫేల్ యుద్ధ విమానాల తయారీ సంస్థ డసో ఏవియేషన్ హైదరాబాద్ కేంద్రంగా ఉత్పత్తి కేం ద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చింది. ఈ నేపథ్యంలోనే భారత వైమానిక దళంలో కీలకంగా వ్యవహరిస్తు న్న రఫేల్ యుద్ధవిమానాల తయారీకి సంబంధించి టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్, ఫ్రాన్స్‌కు చెందిన రఫేల్ మాతృ సంస్థ డసో ఏవియేషన్ సంస్థల మధ్య కీలక ఒప్పందం కుదిరిం ది. రఫేల్ యుద్ధ విమానాలకు చెందిన ప్రధాన భాగాలు హైదరాబాద్‌లో తయారు చేయాలని ఈ రెండు సంస్థలు ఒప్పందానికి వచ్చాయి. రఫేల్ ఎయిర్ క్రాఫ్ట్ విడిభాగాలు ఫ్రాన్స్‌కు వెలుపల తయారు కావడం ఇదే మొదటిసారి. ఏరోస్పేస్ రంగంలో భారత్ గణనీయమైన అభివృద్ధి సాధిస్తోందని చెప్పడానికి తాజా ఒప్పందమే ఓ ఉదాహరణగా చెప్పవచ్చు. భారత అమ్ములపొదిలో చేరిన రఫేల్ యుద్ధ విమానాలు ఎంత శక్తివంతమైనవో మనందరికీ

(మిగతా 2వ పేజీలో)

# మావోయిస్టు సుధాకర్ ఎన్‌కౌంటర్

మరో పెద్ద నేతను కోల్పోయిన మావోయిస్టు పార్టీ

పార్టీ కేంద్ర కమిటీసభ్యుడిగా కొనసాగుతున్న సుధాకర్

ఛత్తీస్‌గఢ్ ఇంద్రావతి అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పుల్లో మృతి

2004లో ఉమ్మడి ఏపీ ప్రభుత్వంతో శాంతి చర్చలకు వచ్చిన సుధాకర్



ఏలూరు/ చర్ల: మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో ఉన్న ఇంద్రావతి నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో గురువారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, విప్లవ రాజకీయ పాఠశాల ఇన్‌చార్జ్ తెంటు లక్ష్మీ నరసింహాచలం (67) మరణించాడు. ఆయనకు గౌతమ్ అలియాస్ సుధాకర్ అలియాస్ ఆనంద్ అలియాస్ చంటి అలియాస్ రామరాజు అలియాస్ బాలకృష్ణ అలియాస్ అరవింద్ అనే పేర్లు కూడా ఉన్నాయి. సుధాకర్ పేరుతో పార్టీలో ఆయన సుప్రసిద్ధుడు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌లో మరణించి నెల తిరక్కముందే మరో కీలక నేతను కోల్పోవటంతో ఆ పార్టీకి కోలుకోలేని

(మిగతా 2వ పేజీలో)



## విషమంగా ఎమ్మెల్యే మాగంటి ఆరోగ్యం

### ఆస్పత్రికి బిఆర్ఎస్ నేతలు

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్‌కు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గుండో సమస్యతో బాధపడుతుండటంతో ఆయనను కుటుంబ సభ్యులు గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. మాగంటి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఆయనను ఐసియులో ఉంచి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు, పలువురు బిఆర్ఎస్ నేతలు వెంటనే ఏఐజి ఆస్పత్రికి వెళ్లారు. ఈ సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ ఐసియూలో ఉన్నారని.. చికిత్స కొనసాగుతోందన్న చెప్పారు.

## పోలీసుస్టేషన్‌లో యువకుడి మృతి..

### తెలంగాణ ప్రభుత్వానికి ఎన్‌హెచ్‌ఆర్సీ నోటీసులు





నగరంలోని రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక యువకుడు మృతి చెందిన ఘటనపై జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్‌హెచ్‌ఆర్‌సి) తీవ్రంగా స్పందించింది. ఈ దురదృష్టకర సంఘటనకు సంబంధించి మీడియాలో వెలువడిన కథనాలను సుమోటోగా స్వీకరించిన కమిషన్, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. పోలీసుల వేధింపుల కారణంగానే ఆ యువకుడు ప్రాణాలు కోల్పోయినట్లుగా పలు మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ ఆరోపణలను పరిగణనలోకి తీసుకున్న ఎన్‌హెచ్‌ఆర్‌సి ఈ వ్యవహారంపై సమగ్ర నివేదిక అందజేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని, డిజిపిని ఆదేశించింది. ఈ నోటీసులకు రెండు వారాల్లోగా స్పందించి, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, తీసుకున్న చర్యలపై వివరణ ఇవ్వాలని ఎన్‌హెచ్‌ఆర్‌సి స్పష్టం చేసింది. యువకుడి మృతికి దారితీసిన పరిస్థితులు, పోలీసులపై వచ్చిన ఆరోపణలపైన లోతైన విచారణ జరిపి, వాస్తవాలను నివేదించాలని కోరింది. వివరాల్లోకి వెళితే.. నగరంలోని టోలీచౌకికి చెందిన

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
శుక్రవారం,
జూన్ 6, 2025

# ఉద్యోగులకు 2 డీఏలు



సమర్పించింది. ఉద్యోగుల 57 డిమాండ్లను పరిశీలించిన మంత్రివర్గం.. అధికారుల కమిటీ నివేదిక ప్రకారం కొన్ని అంశాలను ఆమోదించి మిగిలిన వాటిని పరిశీలనకు స్వీకరించింది. ఉద్యోగులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను ఇకపై ప్రతి నెలా క్రమపద్ధతిలో చెల్లించాలని నిర్ణయించింది. ప్రతి నెలా రూ. 700 కోట్లకు తగ్గకుండా బిల్లులు చెల్లించనుంది. ఉద్యోగుల హెల్త్ కార్డులకు సంబంధించి మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగ సంఘాల అభ్యర్థన మేరకు హెల్త్ కేర్ ట్రస్ట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ప్రతి ఉద్యోగి నుంచి నెలకు రూ. 500 వసూలు చేయడంతోపాటు సమాన మొత్తాన్ని ప్రభుత్వ వాటాగా ట్రస్ట్‌కు చెల్లించనుంది. ట్రస్ట్ చైర్మన్‌గా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యవహరించనుండగా ఇతర అధికారులు, ఉద్యోగుల ప్రతినిధులు సభ్యులుగా ఉండనున్నారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా ట్రస్ట్ ద్వారా వైద్య సదుపాయం కల్పించనున్నారు. ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడానికి ఏటా సెప్టెంబర్‌లో శాఖాపరమైన పదోన్నతుల కమిటీ (డీపీసీ) సమావేశం నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. ఇక జిల్లా, రాష్ట్ర స్థాయిలో మెడికల్ ఇన్వ్యాలిడేషన్ కమిటీ ఏర్పాటు చేయాలన్న మరో కీలక డిమాండ్‌ను మంత్రివర్గం ఆమోదించింది. జాయింట్ స్టేట్ కౌన్సిల్, అసోసియేషన్లను గుర్తించేందుకు ఒప్పుకుంది. జీవో 317లో ఇంకా కొన్ని కేటగిరీలను చేర్చాలని నిర్ణయం తీసుకుంది. సచివాలయంలో ప్రస్తుతం పూర్తిగా సెక్రటరియేట్ సర్వీసెస్ ఉద్యోగులే పనిచేస్తుండగా ఇకపై 12.5 శాతం నాన్ సెక్రటరియేట్ సర్వీసెస్ కోటాను అమలు చేయాలనే మరో డిమాండ్‌ను మంత్రివర్గం ఆమోదించింది. పదవీవిరమణ పొందిన ఉద్యోగులను మళ్లీ నియమించరాదనే మరో డిమాండ్‌ను మంత్రివర్గం ఆమోదించింది. గ్రామ కార్యదర్శి పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించింది. ఎన్నికల సందర్భంగా ఇతర జిల్లాలకు బదిలీ అయిన ఉద్యోగులను సొంత జిల్లాలకు తిరిగి పంపించేందుకు అంగీకరించింది. జిల్లా పరిషత్‌లో పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాల పూర్తితోపాటు నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటు డిమాండ్లకు సైతం సమ్మతి తెలిపింది. అంగన్‌వాడీల పదవీవిరమణ ప్రయోజనాలను రూ. 2 లక్షలకు పెంచింది. ఉద్యోగుల అద్దె వాహనాల పెండింగ్ బిల్లుల చెల్లింపుతోపాటు వాహనాల అద్దెల పెంపునకు ఆమోదం తెలిపింది.

### మరికొన్ని నిర్ణయాలు

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు చేసిన ఎర్త్ సైన్స్ యూనివర్సిటీకి మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ పేరు పెట్టాలని నిర్ణయించింది.
- స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ)కు రూ. 10 లక్షల ప్రమాద బీమా పథకాన్ని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అమల్లోకి తెచ్చింది. బీమా కంపెనీలకు చెల్లించాల్సిన ప్రీమియం భారం కాకుండా ప్రభుత్వమే నేరుగా బాధితులకు రూ. 10 లక్షలు చెల్లించాలని నిర్ణయించింది. ఇప్పటివరకు 385 మంది మరణించగా రూ. 38.5 కోట్ల చెల్లింపులకు మంత్రివర్గం ఆమోదించింది.
- హైబ్రీడ్ యాన్యూటీ మోడ్ (హామ్) కింద రాష్ట్రంలోని అన్ని (పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ) రోడ్లను అభివృద్ధి చేయాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. తొలి దశ కింద 7,947 కి.మీ. పంచాయతీరాజ్, 5,190 కి.మీ. ఆర్ అండ్ బీ రోడ్లు కలిపి మొత్తం 13,137 కి.మీ. రోడ్లను అభివృద్ధి చేయనుంది. పంచాయతీరాజ్ రోడ్లకు రూ. 16,780 కోట్లు, ఆర్ అండ్ బీ రోడ్లకు రూ. 16,414 కోట్లు ప్రభుత్వం ఖర్చు పెట్టనుంది. వచ్చే రెండున్నరేళ్లలో రోడ్ల నిర్మాణం పూర్తి చేయనుండగా 15 ఏళ్లపాటు నిర్వహణ బాధ్యతలను ఏజెన్సీలకే ప్రభుత్వం అప్పగించనుంది. పార్లమెంట్ స్థానాన్ని ఒక యూనిట్‌గా లేదా ఉమ్మడి జిల్లాలవారీగా ఒక్కో జిల్లాను ఒక్కో ప్యాకేజీగా విభజించి రోడ్ల అభివృద్ధి చేయాలని నిర్ణయం.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో రూ. 19,579 కోట్లతో అంచనాలతో హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణ చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. కారిడార్%-%1లో భాగంగా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి ఫ్యూచర్ సిటీ వరకు 39.6 కి.మీ., కారిడార్%-%2లో భాగంగా జూబ్లీ బస్‌స్టేషన్ నుంచి మేడ్చల్ వరకు 24.5 కి.మీ., కారిడార్%-%3లో భాగంగా జూబ్లీ బస్‌స్టేషన్ నుంచి శామీర్‌పేట్ వరకు 22 కి.మీ. కలిపి మొత్తం 86.1 కి.మీ. కారిడార్‌ను నిర్మించనుంది. ఈ మేరకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ ఈ విషయంలో కేంద్రాన్ని ఒప్పించాలని మంత్రి పొంగులేటి కోరారు.
- రాష్ట్రంలో సన్న ధాన్యం పండించే రైతులకు ప్రోత్సాహాన్ని కొనసాగించాలని.. ప్రజలకు మేలు చేసే కార్యాక్రమాలకు గ్రీన్ చానల్‌లో చెల్లింపులు జరపాలని నిర్ణయించింది.
- ములుగు జిల్లా ఇంచర్ల గ్రామంలో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు 12 ఎకరాల కేటాయింపును మంత్రివర్గం ఆమోదించింది.




## పేదలను కొట్టి పెద్దలకు భూములు

### పెద్ద ధన్వాడలో రైతులపై కేసులు, అరెస్టులు దుర్మార్గం

### బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు మండిపాటు

హైదరాబాద్: బీద రైతుల కడుపుకొట్టి వారి భూములను బడా పారిశ్రామికవేత్తలకు కారు చౌకగా కట్టబెట్టడం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అలవాటుగా మారిందని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. తనకు నచ్చిన బడాబాబుల కోసం 2013 భూసేకరణ చట్టాన్ని తుంగలో తొక్కుతూ భూములను బలవంతంగా సేకరించే బాధ్యతను సీఎం భుజాన వేసుకున్నారని ఆరోపించారు. దీంతో రైతులపై తరచూ ప్రైవేటు వ్యక్తులు, పోలీసులు దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. జోగుళాంబ గద్వాల జిల్లా పెద్ద ధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీకి చెందిన బౌన్సర్లు, పోలీసులు రైతులపై విచక్షణారహితంగా దాడి చేయడం అమానుషమని 'ఎక్స్'లో గురువారం పోస్టు పెట్టారు. పాలమూరు బిడ్డనని పదేపదే చెప్పుకునే సీఎం.. తన సొంత జిల్లాలో ఘటన జరిగినా స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. పోలీసులు పెద్ద ధన్వాడతోపాటు మొత్తం 12 గ్రామాల రైతులపై దాడి చేసి, 40 మందిపై కేసులు నమోదుచేశారని, 12 మందిని రిమాండ్‌కు పంపారని తెలిపారు. రైతులపై దాడి చేయించిన ఇథనాల్ ఫ్యాక్టరీ యజమాని, బౌన్సర్లపై కేసులు ఎందుకు పెట్టలేదో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. పెద్ద ధన్వాడ తరహా ఘటనలు ఏడాదిగా రాష్ట్రంలో అనేకచోట్ల జరుగుతున్నాయని విమర్శించారు. పెద్ద ధన్వాడ ఘటనలో అరెస్టు చేసిన 12 మంది రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### కేసీఆర్ దార్శనికతకు నిదర్శనం హరితహారం

మాజీ సీఎం కేసీఆర్ ముందుచూపుతోనే తెలంగాణలో పచ్చదనం 24 శాతం నుంచి 31 శాతానికి పెరిగిందని హరీశ్‌రావు అన్నారు.

# రఫెల్ బాడీ.. హైదరాబాద్‌లో తయారీ

తెలిసిందే. మరికొన్ని రఫెల్స్ ఫ్రాన్స్ నుంచి అందాల్సి ఉంది. అయితే, తాజాగా మేక్ ఇన్ ఇండియాలో తాము కూడా భాగస్వామి గా కావాలని నిర్ణయించిన డసో ఏవియేషన్స్ సంస్థ టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ తో ఈ ఒప్పందం కుదుర్చుకుంది. దీని కింద హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న ఫెసిలిటీలో కంపెనీ రఫెల్ యుద్ధ విమానాల 'ఫ్యూజ్‌లేజ్'ల (విమానం ప్రధాన బాడీ) తయారీకి ముందుకొచ్చింది. మ్నె ద టి సారిగా డసో ఏవియేషన్ రఫెల్ యుద్ధ విమానాల 'ఫ్యూజ్‌లేజ్'లను ఫ్రాన్స్ బయట తయారు చేయాలనుకోవటం ఇదే తొలిసారి కావటం గమనార్హం. టాటాలతో జరిగిన ఒప్పందం ప్రకారం టాటా అడ్వాన్స్‌డ్ అత్యాధునిక ఉత్పత్తి కర్మాగారాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనుంది. ఇక్కడ రఫెల్ యుద్ధ విమానాలకు సంబంధించిన కీలకమై న స్ట్రక్చరల్ భాగాలను తయారు చేయనున్నారు. ప్రధానం గా యుద్ధ విమానానికి సంబంధించిన బాడీ మధ్య భాగం, వెనుక భాగం, ముందు భాగం హైదరాబాద్‌లో నిర్మిస్తారు. 2028 నాటికి ఈ అసెంబ్లింగ్ లైన్ అందుబాటులోకి వ స్తుందని డసాల్ట్ ప్రకటించింది. దీని నుంచి నెలకు రెండు 'ఫ్యూజ్‌లేజ్'లను డెలివరీ చేసే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే టాటాలు బోయింగ్ విమానాలకు సంబంధించిన బాడీలను హైదరాబాద్ ఫెసిలిటీలో తయారు చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుత పరిణామాలు భారత ఏరోస్పేస్ రంగంలో కొత్త చరిత్రకు ప్రారంభమని టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ అధికారులు పేర్కొంటున్నారు. పైగా టాటా సంస్థలకు ప్రపంచ వ్యాప్తంగా నమ్మకాన్ని పెంచుతోందని వారంటున్నారు. ప్రస్తుతం భారత వైమానిక దళంలో 36 రఫెల్ జెట్ విమానాలు దేశ భద్రత సేవల్లో కొనసాగుతున్న తరుణంలో ఈ డీల్ రావటం విశేషం.

### ఈ ఒప్పందం ఓ మైలురాయిగా నిలుస్తుంది: సిఎండి

భారత రక్షణ రంగ చరిత్రలో ఈ ఒప్పందం ఓ మైలురాయిగా నిలుస్తుందని టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెట్ సిఎండి సుకరన్ సింగ్ తెలిపారు. డసో ఏవియేషన్ సంస్థతో చేసుకున్న ఈ ఒప్పందం టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సామర్థ్యాలను గుర్తు చేస్తుందన్నారు. భారతదేశ వైమానిక వ్యవస్థ అభివృద్ధి, పురోగతిని ఈ ఒప్పందం ప్రతిబింబిస్తుందని అన్నారు. ఇప్పటికే టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ఎయిర్ బస్, బో యింగ్ కంపెనీల విడి భాగాలు తయారు చేస్తోంది. మరోవైపు యుద్ధ విమానాల తయారీ దిశగా హైదరాబాద్ పరిశ్రమలు ముందడుగు వే శాయి. తేజస్ మార్క్–1ఏలో 5 భాగాలు ఉంటే అందులో మధ్య భాగా న్ని హైదరాబాద్‌లోని వెమ్ టెక్నాలజీస్ డెవలప్ చేసింది. ప్రస్తుతం మ రింత అధునాతన తేజస్



మార్క్–1ఏ కి మధ్య భాగాన్ని సిద్ధం చేశారు. మొదటి ఉత్పత్తిని మే 30న హెచ్ఏఎల్‌కు అందజేశారు. 2028 ఆర్థిక సంవత్సరం నాటికి ఎయిర్‌క్రాఫ్ట్ విడిభాగాల ఉత్పత్తి యుద్ధ విమానాల తయారీలో మరింత వేగం పెంచేందు కు ఈ ఒప్పందం దోహదపడనుందని ఆయన తెలిపారు. 2028 ఆర్థిక సంవత్సరం నాటికి ఎయిర్‌క్రాఫ్ట్ విడిభాగాలను ఉత్పత్తి చేసే లక్ష్యంతో టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సంస్థ ఏర్పాట్లు చేయనుందన్నారు.

### ఇది నిర్ణయాత్మక అడుగు: డసో ఏవియేషన్ చైర్మన్

భారత్‌లో తమ ఉత్పత్తిని బలోపేతం చేయడంలో ఇది నిర్ణయాత్మక అ డుగని డస్టాల్ ఏవియేషన్ చైర్మన్ అండ్ సిఈఓ ఎరిక్ ట్రాపియర్ తెలిపారు. భారత రక్షణ రంగంలో తమ సేవలను విస్తరిస్తున్నందుకు ఆ యన ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయం రఫేల్ విస్తరణకు మరింత దోహదం చేస్తుందని, అంతేకాకుండా నాణ్యమైన సేవలు అందిస్తూ సైనిక అవసరాలను తీర్చేందుకు ఉపయోగపడుతుందన్నారు.



## మావోయిస్టు సుధాకర్ ఎన్‌కౌంటర్

దెబ్బ తగిలినట్టయ్యింది. కీలక నేతలున్నారన్న సమాచారంతో..: ఇంద్రావతి అటవీ ప్రాంతంలో సుధాకర్‌తోపాటు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండి ప్రకాష్, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు పాపారావు, మరికొంతమంది కీలక నేతలు ఉన్నారన్న సమాచారంతో ఎస్‌టీఎఫ్, డీఆర్‌జీ, కోబ్రా విభాగాల ప్రత్యేక పోలీసు బలగాలు బుధవారం సాయంత్రం నుంచి పెద్ద ఎత్తున కూంబింగ్ చేపట్టాయి. గురువారం ఉదయం మావోయిస్టులు తారసపడటంతో ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయని, అనంతరం ఆ ప్రాంతంలో గాలించగా సుధాకర్ మృతదేహం లభించిందని బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ తెలిపారు. ఘటనా ప్రాంతం నుంచి ఏకే 47 తుపాకీ, మందుగుండు సామగ్రి, విప్లవ సాహిత్యం, ఇతర వస్తువులు బలగాలు స్వాదీనం చేసుకున్నాయి. సుధాకర్‌పై రూ.40 లక్షల రివార్డు ఉంది. శాంతి చర్చల్లో పాల్గొన్న సుధాకర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004లో నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో నక్సలైట్లతో జరిగిన శాంతి చర్చల్లో సుధాకర్ పాల్గొన్నాడు. ఆయన స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లా పెదపాడు మండలం సత్యవోలు. సుధాకర్ తండ్రి రామకృష్ణుడు, తల్లి సరస్వతి. వీరికి సుధాకర్ 6వ సంతానం. సత్యవోలులో సుధాకర్ సోదరుడు తెంటు ఆనందరావు నివసిస్తున్నారు. సుధాకర్ మృతితో స్వగ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఆయన చింతలపూడి మండలం ప్రగడవరంలో 10వ తరగతి, ఏలూరు సీఆర్ రెడ్డి కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. విజయవాడలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాలలో 1972లో చదువుతున్నప్పుడే మావోయిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితుడై అడవి బాట పట్టారు. చివరిసారిగా 1983లో తన తండ్రి అనారోగ్యానికి గురైతే చూడ్డానికి వచ్చి నపుడు సుధాకర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. జైలు నుంచి విడుదలై మళ్లీ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఆయన ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శిగా పని చేస్తున్న సమయంలో 2013లో కేంద్ర కమిటీలో స్థానం దక్కింది. అనంతరం పార్టీ పబ్లికేషన్ విభాగానికి నాయకత్వం వహించాడు. సుధాకర్ 43 ఏళ్లపాటు మావోయిస్టు పార్టీలో పనిచేశారు. 2024%-%25 సంవత్సరంలో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్లలో మొత్తం 403 మంది మావోయిస్టులు మృతి చెందారని సుందర్‌రాజ్ వెల్లడించారు.

# నేడు పీసీ ఘోష్ కమిషన్ ముందుకు ఈటల

### కాళేశ్వరం బరాజ్‌ల నిర్మాణంలో పాత్రపై ప్రశ్నించే అవకాశం

### పార్టీ మారడంతో ఈటల వాంగ్మూలంపై సర్వత్రా ఆసక్తి

### 9న హరీశ్‌రావు, 11న కేసీఆర్‌ను విచారించనున్న కమిషన్



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులోని బరాజ్‌ల నిర్మాణంలో అవకతవకలపై విచారణ నిర్వహిస్తున్న జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ శుక్రవారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి, ప్రస్తుత బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌ను ప్రశ్నించనుంది. ఏడాది కాలంగా విచారణ జరుపుతున్న కమిషన్ ఎదుట ఓ ముఖ్య నేత హాజరై వాంగ్మూలనం ఇవ్వనుండడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. తొలి దఫా బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రిగా ఈటల రాజేందర్ పనిచేసినప్పుడే కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన కీలక నిర్ణయాలు జరిగాయి. బరాజ్‌ల నిర్మాణం సైతం అప్పుడే ప్రారంభమై పూర్తయ్యింది. ప్రాణహిత%-%చేవెళ్ల ప్రాజెక్టు స్థానంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించాలని తీసుకున్న నిర్ణయంతో పాటు ప్యాకేజీలవారీగా కాళేశ్వరం ప్రాజెక్టు పనులకు ఆర్థిక అనుమతులు, ఆ తర్వాత పనుల అంచనాల సవరణకు అనుమతి, రుణ సమీకరణ కోసం కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్ (కేఐపీసీఎల్) స్థాపనకు అనుమతుల జారీలో నాడు ఆర్థిక శాఖ కీలకంగా వ్యవహరించింది. ఈ నిర్ణయాల్లో ఈటల రాజేందర్ పాత్రపై ఆయన్ను కమిషన్ ప్రశ్నించే అవకాశం ఉంది. ప్రాజెక్టు నిర్మాణానికి అప్పట్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పలు కమిటీలకు ఈటల నేతృత్వం వహించగా, మరికొన్ని కమిటీల్లో ఆయన సభ్యుడిగా ఉన్నట్టు గుర్తించింది. ఈ వ్యవహారాల్లో ఆయ న పాత్రపై కమిషన్ ప్రశ్నించనుంది. కమిషన్ ఎదుట ఈటల ఇవ్వనున్న వాంగ్మూలం కీలకంగా మారే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా, కమిషన్ ఈ నెల 9న మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌ను, 11న మాజీ సీఎం కేసీఆర్‌ను క్రాస్ ఎగ్జామినేషన్‌కు హాజరు కావాలని కోరింది. వారికి ఇప్పటికే సమన్లు పంపించింది. వాస్తవానికి ఈ నెల 5నే కేసీఆర్‌ను ప్రశ్నించేందుకు కమిషన్ సమన్లు పంపగా, ఆయన అనారోగ్య కారణాలు చూపి మరి కొంత సమయం కోరారు. దీంతో 11వ తేదీన రావాలని కోరింది.

## పోలీసుస్టేషన్‌లో యువకుడి మృతి

మహహ్మద్ ఇర్ఫాన్ (35) ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. అతడికి ఇద్దరు భార్యలు. ఈ క్రమంలో అతడు మరో మహిళతో సన్నిహితంగా ఉండటంతో విషయం తెలుసుకున్న రెండో భార్య నిలదీసింది. ఈ విషయంపై భార్యా భర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. అలాగే మే 13న కూడా పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టగా అది ఎంతకీ తెగకపోవడంతో ఇరు వర్గాలు రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించారు. ఈ క్రమంలో భర్తపై భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. భర్తను లోపలికి తీసుకెళ్లిన పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. ఆ తరువాత కొద్దిసేపటికే ఇర్ఫాన్ కుప్పకూలిపడిపోయాడు. వెంటనే కుటుంబసభ్యులు ఉస్మానియాకు తరలించగా చికిత్స పొందుతూ అతడు మరణించాడు. అయితే పోలీసులు కొట్టడం వల్లే అతడు మరణించాడంటూ ఇర్ఫాన్ సోదరుడు ఆరోపించాడు. ఇర్ఫాన్‌ను తాము కొట్టలేదని పోలీసులు వెల్లడించారు. పోలీసుల టార్చర్ వల్లే యువకుడు మృతిచెందాడంటూ మీడియాలో కథనాలు రావడంతో ఈ ఘటనను ఎన్‌హెచ్ఆర్‌సి సుమోటోగా తీసుకుని తెలంగాణ ప్రభుత్వానికి, డిజిపికి నోటీసులు జారీ చేసింది.

# భారీ ప్లాస్టిక్ గ్లోబ్‌తో భూగోళాన్ని కాపాడాలని మానవహారం




### సేవ్ హుస్సేన్ సాగర్...
### సేవ్ హైదరాబాద్...
### కాలుష్యాన్ని అరికట్టాలి ...
### హైదరాబాద్ సిటిజన్ ఫోరం...

సికింద్రాబాద్, జూన్ 05 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో గురువారం సేవ్ హుస్సేన్ సాగర్ సేవ్ హైదరాబాద్ పేరిట కాలుష్యాన్ని అరికట్టాలి పర్యావరణాన్ని కాపాడాలనే కార్యక్రమం నిర్వహించారు. ట్యాంక్ బండ్ పై వినూత్నంగా ఏడు అడుగుల భారీ ప్లాస్టిక్ గ్లోబ్ లో ప్లాస్టిక్ వ్యర్థాలు నింపి... భూగోళం మొత్తం ప్లాస్టిక్ తో నిండి ఉందని... భూగోళాన్ని కాపాడుకోవాలన్న ఉద్దేశంతో ప్లాస్టిక్ భూగోళాన్ని ప్రదర్శించి మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రముఖ పర్యావ రణవేత్త డాక్టర్ లుబ్నా సర్వత్ మాట్లాడుతూ ప్రస్తుతం కాలుష్య ప్రమాదం ప్రపంచ మానవాళి మనుగడకే ప్రశ్నార్థకంగా తయారైందని, ప్రజలు ప్రభుత్వాలు గుర్తించి కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. లేకుంటే తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. హైదరాబాద్ నగరంలో ప్రతి వార్డులో ఎన్ని చెట్లు ఉన్నాయో ప్రకటించి వాటి రక్షణ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. సివరేజీ ఎంత ఉత్పత్తి అవుతుంది అది ఎక్కడ కలుస్తుంది దాని నివారణకు చర్యలపై ప్రణాళికలు ఉండాలని సూచించారు. అంతేకాకుండా పెరుగుతున్న హైదరాబాద్ నగరంలో చెరువులను కాపాడుకొని పర్యావరణ రహిత నగరంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్లాస్టిక్ వినియోగం రోజురోజుకు పెరిగిపోతుందని సామాజిక వేత్త డాక్టర్ జయ సూర్య ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాల్సిన అవసరం ప్రజలకు ప్రభుత్వాలకు ఉందని లేనిపక్షంలో అనేక విపత్తులకు గురికావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిటిజన్ ఫోరం ప్రధాన కార్యదర్శి వీరయ్య, ఎం శ్రీనివాసరావు, మల్లం రమేష్, మోహన్ నాయుడు, రాజమౌళి, గోపాల్, సంగీత,హస్మిత, లలిత, శ్రీవల్లి, మేఘన, సైదులు, నర్సింగరావు, మోహన్, రఘు, రమేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.



## నూతన సాల్ట్ అండ్ స్పైస్ హోటల్ ను ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జూన్ 5(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బహదురుపల్లి వాసులు విష్ణు వర్మ మరియు వంశి వర్మ నూతనంగా ఏర్పాటు చేసుకున్న సాల్ట్ అండ్ స్పైస్ హోటల్ ని ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి, అధ్యక్షులు నవీన్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, కుమార్ యదవ్, సాధు యదవ్, నిఖిల్ రెడ్డి, బాబన్ పాల్గొన్నారు.



## పరిశుభ్రత పాటించి, ఆహార నాణ్యతను మెరుగుపరచాలి

### ఫుడ్ సేఫ్టీ నియమాల పాటించాలి...
### డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి...

సికింద్రాబాద్, జూన్ 05 (వాయిస్ టుడే ప్రతినిధి): ఆహార నాణ్యతను కచ్చితంగా మెరుగుపరచాలని, ఫుడ్ సేఫ్టీ రెగ్యులేషన్స్‌ను ఖచ్చితంగా పాటించాలని, పరిశుభ్రతను అన్ని విధాలుగా కొనసాగించాలని పలు హోటల్స్ యజమానులకు సిబ్బందికి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి సూచించారు. గురువారం తార్నాక డివిజన్ లోని పలు హోటల్స్, టిఫిన్ సెంటర్ల లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఆహార నాణ్యత పై దృష్టి సారించి, హోటల్స్‌లో ఆహార శుభ్రత, నాణ్యత, పారిశుద్ధ ప్రమాణాలు పాటించే విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ నగర ప్రజల ఆరోగ్య రక్షణ అందరి బాధ్యత అని, ప్రతి హోటల్, ఫుడ్ స్టాల్ నాణ్యతా ప్రమాణాలు పాటించి, పరిశు భ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలనీ సూచించారు. కేవలం వ్యాపార లక్ష్యాలతో కాకుండా, వినియోగదారుల ఆరోగ్యం పట్లనూ జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు.

## మిగిలిన జిపిఓ పోస్టులను నిరుద్యోగులతో భర్తీ చేయాలి: మానవతారాయ్

సికింద్రాబాద్, జూన్ 05 (వాయిస్ టుడే ప్రతినిధి): రెవెన్యూ విభాగంలో మిగిలిపోయిన 7404 గ్రామ పాలనాధికారి (జిపిఓ) ఉద్యోగాలను జాబ్ క్యాలెండర్ ద్వారా నిరుద్యోగులతో భర్తీ చేయాలని విద్యార్థి నిరుద్యోగ జేఏసీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మానవతారాయ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం విద్యార్థి నిరుద్యోగులతో కలిసి సెక్రటేరియట్ లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిరుద్యోగుల సమస్యలు నోటిఫికేషన్ల విషయాలపై మంత్రితో చర్చించారు. అనంతరం మానవత రాయ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 10954 గ్రామ పాలనాధికారి ఉద్యోగాల్లో 3550 ఉద్యోగాలను రెవెన్యూ శాఖలో పనిచేసిన విఆర్ఏ వీఆర్వోలతో రాత పరీక్ష ద్వారా భర్తీ చేశారని తెలిపారు. మిగిలిన 7404 ఉద్యోగాలను నిరుద్యోగులతో నింపితే విద్యార్థి నిరుద్యోగులకు న్యాయం చేసినట్లు అవుతుందని చెప్పారు. ఈ విషయంపై క్యాబినెట్ సమావేశంలో చర్చించి విద్యార్థి నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నిరుద్యోగులు క్రాంతి, మల్లికార్జున్, మహేష్, రాము, హేమంత్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలను నాటిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి మరియు జగద్గిరిగుట్ట సీఐ నరసింహ

### పచ్చదనాన్ని పెంచుకుందాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం.




కుత్బుల్లాపూర్ జూన్ 5(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ లోని చిత్తారమ్మ దేవి నగర్ లో గల శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు పర్యావరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీ సొంటి రెడ్డి పున్నారెడ్డి మరియు జగద్గిరిగుట్ట సిఐ నరసింహ మొక్కలు నాటి పచ్చదనంతో పర్యావరణాన్ని కాపాడుకుందాం అనే సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీ సొంటి రెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ ఈ విధంగా చెట్లను నాటితే అవే ప్రగతికి మెట్లు అని నినదించారు. అదేవిధంగా పిల్లలందరూ తమ పుట్టినరోజు నాడు ఒక మొక్కను నాటినట్లయితే భావితరాలకి స్వచ్ఛమైన పర్యావరణం ఇవ్వవచ్చని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ వైస్ చైర్మన్ శ్రీమతి చైతన్య పున్నారెడ్డి , ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్‌ల వద్ద నిఘా ముమ్మరం: ఏసీపి శశాంక్ రెడ్డి



సికింద్రాబాద్, జూన్ 05 (వాయిస్ టుడే ప్రతినిధి): బక్రీద్ పండుగ సమీపిస్తున్న తరుణంలో చెక్ పోస్ట్ ల వద్ద నిఘా ముమ్మరం చేశామని ఏ సి పి శశాంక్ రెడ్డి తెలిపారు. లాలాగూడ పోలీసుల ఆధ్వర్యంలో మిర్జాలగూడ టీ జంక్షన్, లాలాపేట ఇసుక బావి వద్దనున్న చెక్పోస్టులో గురువారం సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చెక్ పోస్టును సందర్శించిన ఏసిపి శశాంక్ రెడ్డి మాట్లాడుతూ చెక్ పోస్ట్ ల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నిఘా మరింత ముమ్మరం అవుతుందని పేర్కొన్నారు. జంతువుల అక్రమ రవాణాను సమర్ధవంతంగా పూర్తిస్థాయిలో అరికట్టేందుకు ఈ సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. అనంతరం , వాహనాలను తనిఖీలు చేశారు. లాలాగుడా ఇన్స్పెక్టర్ రఘు బాబు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## నాచారంలో 30 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- నాచారం డివిజన్లోని సాయి నగర్లో మిగిలి ఉన్న భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి 5 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించారు. అలాగే ఇందిరానగర్ వీధి నెంబర్ 11 మరియు 12లల్లో కొత్తగా సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు 25 లక్షల రూపాయలు మంజూరు చేయించడం అయినది. ఈరోజు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి గారు ఈ పనులకు భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నాచారం డివిజన్లో ఇలాంటి భూగర్భ డ్రైనేజీ సమస్యలు కానీ సిమెంట్ రోడ్ల సమస్యలు లేకుండా డివిజన్ ను ఉత్తమ డివిజన్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈ కీర్తి వినీత్ వర్క్ ఇన్స్పెక్టర్ విజయకుమార్ జలమండలి సిబ్బంది మరియు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు ఇందిరానగర్ వాసులు అలాగే సాయి నగర్ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## నూతన దేవాలయాల ముఖ ద్వార మహోత్సవం

### హాజరైన ప్రజాప్రతినిధులు

కంటోన్మెంట్: జూన్ 5 (వాయిస్ టుడే ప్రతినిధి): ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ హస్మంత్ పెట్ లోని శివాలయం, శ్రీ దుర్గమాత, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం ముఖద్వారా ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగిందాని, ఆలయ నిర్వాహకులు, TPCC కార్యదర్శి, దండుగుల యాదగిరి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ బండి రమేష్, మల్కాజ్ గిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ మైనంపల్లి హనుమంతరావు, బోయిన్పల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు,ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లికార్జున్, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన్న ప్రతాప్, కోట నీలిమ, వడ్డేపల్లి రాజేశ్వరరావు, గొట్టిముక్కల వెంగళరావు, తదితరులు హాజరై ఆలయాల ముఖ ద్వారం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా దండుగుల యాదగిరి మాట్లాడుతూ... దేవాలయం ముఖద్వారల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామని, త్వరలోనే విగ్రహాల ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ దండుగుల అమూల్య, డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, సతీష్ రెడ్డి, బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ సభ్యులు నల్లోల రాజేందర్, అస్లం, నాయకులు రవీందర్ రెడ్డి, అరవింద్, షహన్షా, కనకరాజు, సందీప్, కిరణ్ గౌడ్, విజయలక్ష్మి, రమాదేవి, ప్రగతి, రేష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి: భానుకా మల్లికార్జున్



కంటోన్మెంట్: జూన్ 5 (వాయిస్ టుడే ప్రతినిధి): కంటోన్మెంట్ ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, బోర్డు నామినేటెడ్ మెంబర్ భానుక నర్మద మల్లికార్జున్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని 6వ వార్డులోని ట్రాన్స్పోర్ట్ రోడ్డు, ఆసియన్ పెయింట్స్ కాలనీ సమీపంలో చెత్త కుండి వద్ద ఉన్న చెత్తను మొత్తం తొలగించి, సుమారు 100 చెట్లను కంటోన్మెంట్ బోర్డ్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ పుష్పేంధర్ గుప్తా, దాఫెదర్ %వీ=% రాజు, మరియు ఆ కాలనీలో వాకింగ్ చేసే సభ్యులతో కలసి మొక్కలను నాటడం జరిగిందాని, బానుక నర్మదా మల్లికార్జున్ తెలిపారు. కంటోన్మెంట్ ప్రాంతంలో అనేక మొక్కలు నాటడం వలన రెండుసార్లు అవార్డు రావడం జరిగిందని భానుక నర్మద మల్లికార్జున్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గౌతం జైన్, అజయ్ గౌడ్, కోటేశ్వర్ రావు, రవీందర్ రెడ్డి, అక్షయ్ జైన్, మరియు కంటోన్మెంట్ బోర్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




## మైండ్‌ఫుల్ మార్నింగ్స్ కోసం టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ చొరవ

### పర్యావరణ అనుకూల చొరవతో వినూత్న కార్యక్రమం..

### టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ పర్యావరణానికి అనుకూలమైన "మైండ్‌ఫుల్ మార్నింగ్స్"కు మార్గం వేసింది

హైదరాబాద్: సృజనాత్మకతను సామాజిక బాధ్యతతో మిళితం చేస్తూ, టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ ఆధ్వర్యంలో ఓ వినూత్నమైన, ఉపకరమైన పర్యావరణ ప్రచారానికి శ్రీకారం చుట్టింది. మహావీర్ హాస్పిటల్‌తో కలిసి చేస్తున్న ఈ చొరవ ప్రతీ రోజు ప్రారంభాన్ని పచ్చదనంతో ప్రారంభించేలా ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా.., మసాబ్ ట్యాంక్‌లోని మహావీర్ హాస్పిటల్ దంత విభాగం ద్వారా పర్యావరణహితమైన బాంబూ (వెదురు) టూత్‌బ్రష్‌లు, దీనిపైన అవగాహన కల్పించే సమాచార కరపత్రాలను రోగులు మరియు సందర్శకులకు పంపిణీ చేయనున్నారు.

## మణికొండ మున్సిపాలిటీ సాయిరాం కాలనీలో 3M కార్ కేర్ సెంటర్ ప్రారంభం

రాజేంద్ర నగర్ 05 జూన్ (వాయిస్ టుడే): మణికొండ మున్సిపాలిటీ సాయిరాం కాలనీలో 3%వీ% కార్ కేర్ సెంటర్ ప్రారంభించిన గుడ్డి మల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ , మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి. మరియు మణికొండ మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ కె రామకృష్ణారెడ్డి .. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు..



## ఐఏఎస్ అధికారి అలుగు వర్షిణిపై వేగవంతంగా విచారణ చేపట్టాలి

సికింద్రాబాద్, జూన్ 05 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రభుత్వ హాస్టల్లో చదువుకుంటున్న పిల్లలను టాయిలెట్లు కడిగించాలని ప్రిన్సిపాల్ కు ఆదేశాలు ఇచ్చిన ఐఏఎస్ అధికారిని అలుగు వర్షిణి పై విచారణ వేగవంతం చేయాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల సమైక్య అధ్యక్షులు మహేశ్వర్ రాజ్ డిమాండ్ చేశారు. ఈ విషయంపై చత్రినాక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పోలీస్ శాఖ ప్రభుత్వం ఇప్పటివరకు చర్యలు చేపట్టలేదన్నారు. ఎస్సీలను అవమానించడమే కాకుండా సామాజిక అసహనాన్ని రెచ్చగొట్టిందని మండిపడ్డారు. ఈ మేరకు గురువారం సమైక్య కార్యాలయం నుండి పత్రిక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ అధికారిగా ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. విద్యార్థుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉండడమే కాకుండా దేశ భవిష్యత్తుకు ప్రమాదమేనని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాన్ని అత్యంత తీవ్రంగా పరిగణించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు ర్యాలీలకు దారితీస్తుందని వెంటనే అధికారిపై ఎస్సీ ఎస్టీ యాక్ట్ కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి వేగవంతమైన విచారణ చేపట్టి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా న్యాయమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంతవరకు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయని ఛత్రినాక పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పైనా క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.



## శ్రీ కనిగిరి వెంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్టీ బోర్డు ప్రమాణ స్వీకారం

### ముఖ్య అతిథిగా హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– ఉప్పల్ స్వరూప్ నగర్ లోని కనిగిరి వెంకటేశ్వర స్వామి దేవాదాయ ధర్మాదాయ ట్రస్టీ బోర్డు ధర్మకర్తలుగా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, ధర్మకర్తలుగా బిక్కుమాల రమేష్ గుప్తా , చింతలకుంట శ్రీనివాసరెడ్డి, కొన్నాని అంజిరెడ్డి, యాసోజు నరసింహ చారి, పూజారి హనుమంతు, షామీర్పేట్ రాకేష్ రెడ్డి,సుడుగు భాస్కర్ రెడ్డి, ఆనంద్ ప్రభు, నాగారం గాయత్రి దేవి, గజ్జల వెంకట్ రెడ్డి, వంక పవన్ కుమార్, కందాడి సత్తిరెడ్డి,కే శ్రీనివాస్, ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ నేపథ్యంలో ఆలయ ట్రస్టీ బోర్డు ప్రథమ కమిటీ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమం లో దేవాలయ ఈఓ వెంకన్న , డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోదుగు శేఖర్ రెడ్డి, మోదుగు మోహన్ రెడ్డి, చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,బిక్కుమల్ల అంజయ్య గుప్తా, పూజల ప్రభాకర్,ఈగ అంజయ్య ముదిరాజ్ ,తెలకల మోహన్ రెడ్డి, బజారు జగన్నాథ గౌడ్, ఆకిటి ఆగం రెడ్డి, భాస్కర్ రెడ్డి,బాబురావు, భూసం రఘునాథరెడ్డి ,సల్ల ప్రభాకర్ రెడ్డి, మంద మురళి కృష్ణారెడ్డి, నాగారం వెంకటేష్, మాశెట్టి రాఘవేంద్ర ,సతి , బజార్ నవీన్ గౌడ్,ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం నాయకులు ఇతర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్,నాయకులు పురప్రముఖులు పాల్గొన్నారు.

## తార్నాక జంక్షన్ మూసివేత...

### ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ జోయల్ డెవిస్...

సికింద్రాబాద్, జూన్ 05 (వాయిస్ టుడే ప్రతినిధి): ట్రాఫిక్ సమస్యను నివారించేందుకు ఇటీవలే ఓపెన్ చేసిన తార్నాక సిగ్నల్ జంక్షన్ ను నేటి నుంచి తిరిగి మూసివేయనున్నట్లు ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ జోయల్ డెవిస్ తెలిపారు. గురువారం తార్నాక జంక్షన్ను సందర్శించి పరిస్థితిని సమీక్షించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ట్రాఫిక్ సమస్యలను తప్పించేందుకు ఇటీవలే తార్నాక జంక్షన్ ను ఆధునికరించి ట్రయల్ రన్ లో భాగంగా చౌరస్తా ను తెరిచామని. అప్పటినుండి ట్రాఫిక్ సమస్య తీరకపోగా అది మరింత జటిలంగా తయారై నలు దిక్కుల నుండి ట్రాఫిక్ సమస్య తలెత్తుతోందనీ వాహనదారుల నుంచి వస్తున్న వత్తిడితో సమస్యను గుర్తించిన ట్రాఫిక్ అదికారులు సీపీ ఆనంద్ కు వివరించారనీ, సిగ్నల్ రీ ఓపెన్ చేసినప్పటి నుంచి ట్రాఫిక్ సమస్య పెరిగినట్లు గుర్తించామని, వాహనదారుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని, ప్రజాభిప్రాయాలు సేకరించిన అనంతరం తాత్కాలికంగా సిగ్నల్ ను మూసివేస్తున్నట్లు స్పష్టం చేశారు. రోడ్డు వెడల్పు పనులపై జిహెచ్ఎంసి అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపి అశోక్ కుమార్, ఏసీపీ సంపత్ కుమార్ ,ఓయూ ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ సత్యనారాయణ, ఎస్సై నిరంజన్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## మెగా రక్త దానం శిబిరంలో పండ్లు మొక్కల పంపిణీ బ్యానర్ని ఆవిష్కరించిన జనసేన నాయకుడు

### జనసేన పార్టీ ఇంచార్జీ మమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



కూకట్పల్లి, జూన్ 5(వాయిస్ టుడే): కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని మెగా అభిమానుల సమక్షంలో అడ్వకేట్ వాసుదేవుడు మరియు మెగా అభిమానుల సమక్షంలో ఆపరేషన్ సింధూర్ భారత సైన్యం విజయానికి సూచికగా జూన్ నెల 14న రమ్య గ్రౌండ్ నందు జరుగు రక్తదాన శిబిరంలో పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమ బ్యానర్ ను కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ మమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు అందే శ్రీరామ మూర్తి, దాసరి రంగారావు, జనసేన నాయకులు, కలికినీడి ప్రసాద్, డి.రవీంద్రనాథ్ ఠాగూర్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, అడబాల షణ్ముఖ, గడ్డం వీర, అశోక్, సుబ్బు, అనిత గాలి, యాళ శిరీష మరియు వాసుదేవుడు మిత్రబృందం పాల్గొన్నారు.





## టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి చీరల పంపిణీ చేసిన కాంగ్రెస్ శ్రేణులు

కూకట్పల్లి, జూన్ 5(వాయిస్ టుడే): కూకట్పల్లి నియోజకవర్గం శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం జన్మదిన వేడుకలను నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. సత్యం శ్రీరంగం పుట్టిన రోజును పురస్కరించుకొని నియోజకవర్గంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాలాజీనగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు రాజానోళ్ల లక్ష్మి, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ హాజరై కేక్ కట్ చేసి, పారిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణి చేశారు. ఈ నేపథ్యంలో బాలానగర్ డివిజన్ డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షులు మల్లికార్జున్ యాదవ్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి శ్రీకాంత్ పటేల్ గౌడ్, పులి శివ కుమార్ గౌడ్, గాజుల మహేష్ గౌడ్, ఓబిసి సెల్ చైర్మన్ నరేష్, యూత్ కాంగ్రెస్ బాలానగర్ డివిజన్ అధ్యక్షులు అర్షద్ సోను, ఎన్ఎస్ యుఐ నాయకులు సూర్య ఆధ్వర్యంలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో అతిథులుగా చైర్మన్ పుష్పారెడ్డి, కాంటెస్టెడ్ కార్పోరేటర్ దండుగుల యాదగిరి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి. సలీం హాజరై కేక్ లు కట్ చేసి, పండ్లు పంపిణి చేసి, స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం పారిశుద్ధ కార్మికులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య రాణి, డివిజన్ ల మహిళా అధ్యక్షురాళ్లు మారుతీ, జోజమ్మ, భారతమ్మ, విజయ లక్ష్మి, జ్యోతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బందీగా బాలనరసింహ, మాదారి శ్రీను, తిరుపతయ్య, నరేష్, ఎల్లేష్ యాదవ్, నరసింహ యాదవ్, గణేష్ యాదవ్, మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, బాశెట్టి ప్రభాకరావు, బాణాల వెంకటేష్, చారి, మైసయ్య, బాలరాజు, నరేష్, అరుణ్ గౌడ్, నవీన్, అశోక్, సుధాకర్, శ్రీనివాస్, అనిల్, శ్రీలత, మహేందర్, ఎడ్ల రమేష్, రవి గౌడ్, రవి ముదిరాజ్, సత్యపాల్, కుమార్, మహేందర్, హేమంత్, శేఖర్ గజానంద్, శ్రీకాంత్ గౌడ్, సదా గౌడ్, రేణుక, సాయి భారతి, శంకర్ నాయక్, బాలకృష్ణ, అనిల్, సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు జ్యోతి, స్వరూప గౌడ్, బండి సుధ, పవన్, జిబిన్, అంజి, పారిశుద్ధ కార్మికులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ సోదరులు, తదిరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి: రాజ్ కుమార్ రెడ్డి

**కోత్లాబాద్ గ్రామంలో ఘనంగా శ్రీ అయ్యప్పస్వామి వారి జీవిత చరిత్ర వీధి నాటకం**

**హాజరైన భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి, సభ్యులు**

కోయిలకొండ, వాయిస్ టుడే: ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి సూచించారు. నారాయణపేట నియోజకవర్గం కోయిలకొండ మండలం కోత్లాబాద్ గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి జీవిత చరిత్ర వీధి నాటకాన్ని బుధవారం రాత్రి నిర్వహించారు. ఈ వీధి నాటకానికి రాజ్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులతో, గ్రామస్తులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప స్వామి వారి జీవిత చరిత్రను గ్రామీణ యాస, భాషలో వీధి నాటకం ద్వారా వివరించడం అభినందనీయమని అన్నారు. శ్రీ అయ్యప్పస్వామి వారి జీవిత చరిత్రను కళాకారులు క్లుప్తంగా, అందరికీ అర్థమయ్యే రీతిలో వివరించడం సంతోషంగా ఉందని అన్నారు. ఇంతకుముందు వీధి నాటకానికి సంబంధించిన కళాకారులను, సాంకేతిక నిపుణులను రాజ్ కుమార్ రెడ్డి శాలువలతో ఘనంగా సత్కరించారు. అనంతరం రాజ్ కుమార్ రెడ్డిని, ఫౌండేషన్ సభ్యులను నిర్వాహకులు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీధి నాటక ఉపాధ్యాయులు కతల్ అహ్మద్, హెూర్మోనిస్టులు బి.మాధవులు, రాజన్న, నారాయణ, లక్ష్మన్న, ఖాజన్న, అంజిలయ్య, సందుల అంజిలయ్య, రాజు, వెంకటయ్య, కళాకారులు, అధిక సంఖ్యలో గ్రామస్తులు, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, నర్సింహనాయుడు, హన్మంతు ముదిరాజ్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్టేట్ ఆర్కైవ్స్లో తనిఖీలు చేపట్టిన విజిలెన్స్ అధికారులు

సికింద్రాబాద్, జూన్ 05 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ స్టేట్ ఆర్కైవ్స్ (రాజ్యాభిలేఖ పరిశోధనాలయం) లో పనిచేసే కొందరు ఉద్యోగులు భూకబ్జాదారులతో కుమ్మక్కయి వందల కోట్లు విలువలు చేసే ప్రభుత్వ భూములకు సంబంధించి తయారు చేసిన నకిలీ డాక్యుమెంట్లను రికార్డుల్లో చేర్చినట్టుగా ప్రముఖ పత్రికల్లో వచ్చిన ఆరోపణల నేపథ్యంలో గురువారం విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ కార్యాలయం ద్వారా వందల సంవత్సరాల క్రితం డాక్యుమెంట్లు, సర్వే నెంబర్లు సరైనవా? నకిలీవా? అన్నది ఈ సంస్థ సమాచారంతో నిర్ధారించుకోవచ్చు. ఇంతటి కీలకమైన సంస్థలో పని చేస్తున్న కొందరు ఉద్యోగులు భూ ఆక్రమణదారులతో కుమ్మక్కు అయినట్టుగా ఆరోపణలు వస్తున్నందున కార్యాలయంలో తనిఖీలు చేపట్టారు. సోదాలు కొనసాగుతున్నాయి.

## ఒక్క నిమిషం ఆలస్యమైన నో ఎంట్రీ

హైదరాబాద్, జూన్ 5: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లా కాలేజీల్లో 2025–26 విద్యాసంవత్సరానికి సంబంధించి వివిధ న్యాయ విద్య కోర్సుల్లో ప్రవేశాలకు జూన్ 6వ తేదీన లాసెట్ నిర్వహించనున్న సంగతి తెలిసింది. ఇప్పటికే పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జూన్ 6వ తేదీన మూడు విడతలుగా ఆన్లైన్ విధానంలో పరీక్షలు జరగనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 57,715 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారు.మూడేళ్ల ఎల్ఎల్బీ కోర్సుకి 41,210 మంది, అయిదేళ్ల ఎల్ఎల్బీకి (ఇంటర్ విద్యార్హతతో రాసే ప్రవేశ పరీక్ష) 11,695 మంది, రెండేళ్ల ఎల్ఎల్ఎం కోర్సుకు 4,810 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటికే ఈ పరీక్షల హాల్ టికెట్లను కూడా జారీ చేశారు. వీరందరికీ శుక్రవారం (జూన్ 6) రాత పరీక్ష నిర్వహించనున్నట్లు లాసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ విజయలక్ష్మి తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమతోపాటు హాల్టికెట్లు తప్పనిసరిగా తీసుకురావాలని, ఒక్క నిమిషం ఆలస్యమైన అనుమతించేది లేదని ఆమె స్పష్టం చేశారు.

**జూన్ 23 వరకు ఎస్సీ మహిళా గురుకుల డిగ్రీ ప్రవేశాల దరఖాస్తు గడువు**

తెలంగాణ ఎస్సీ మహిళా గురుకుల డిగ్రీ కాలేజీల్లో 2025–26 విద్యా సంవత్సరానికిగానూ ప్రవేశాలకు అర్హులైన విద్యార్థినుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ ఇప్పటికే విడుదలైంది. ఆసక్తి కలిగిన విద్యార్థినులు జూన్ 23వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఎస్సీ గురుకుల సొసైటీ కార్యదర్శి అలగు వర్షిణి ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుతో పాటు పదోతరగతి మార్కుల మెమో, ఇంటర్మార్కుల మెమోను జత చేయాలని, అలాగే ఈ ఏడాది జనవరి 1 తరువాత జారీ చేసిన ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రాలు, ఐదు పాస్పోర్టు ఫోటోలు తీసుకుని సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. ఇందుకు సంబంధించిన మరిన్ని వివరాలకు గురుకుల వెబ్సైట్తోపాటు 040–23391598 ఫోన్ నంబరును సంప్రదించవచ్చని సూచించారు.

## లోహ విజ్ఞానం పై వూట్జ్ ది ఫర్గాటెన్ మెటల్ క్రాఫ్ట్ ఆఫ్ డెక్కన్ గ్రంధం ఆవిష్కరణ

### అత్యంత నాణ్యమైన ఉక్కు లోహం కూడా ఉత్పత్తి లో తెలంగాణ అగ్రగామీ

### గ్రందాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్సీలు సిరికొండ మధుసూదనా చారి



హైదరాబాద్ జూన్ 5: లోహ విజ్ఞాన0 పై రూపొందించిన డా, శ్రీపెరుందురు జైశంకర్ రాసిన వూట్జ్ ది ఫర్గాటెన్ మెటల్ క్రాఫ్ట్ ఆఫ్ డెక్కన్ గ్రంధం ఆవిష్కరణ పబ్లిక్ గార్డేన్ లలితా కళాతోరణం లో జరిగింది . జాతీయ విశ్వకర్మ ఎంప్లాయిస్, ప్రొఫెషనల్స్ అసోషియేషన్ జాతీయ అధ్యక్షులు ఏ. పద్మాచారి అధ్యక్షతన జరిగిన ఆధ్వర్యంలో జరిగిన ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్సీలు సిరికొండ మధుసూదనాచారి, దాసోజు శ్రవణ్ లు ముఖ్య అతిధులుగా హాజరయి పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మధుసుదనాచారి మాట్లాడుతూ "ప్రపంచంలో అత్యంత నాణ్యమైన కత్తుల తయారీకి ప్రధాన కేంద్రం డమాస్కస్. అయితే, ఈ కత్తుల తయారీకి తెలంగాణలో ఉత్పత్తయ్యే ఉక్కును డమాస్కస్ దిగుమతి చేసుకునేది. పైగా, ఒక ముద్ద ఉక్కు కు పది రేట్ల బంగారు ముద్దలను మన తెలంగాణా ఉక్కు తయారీ దారులకు అందచేసే వారట. ఆరువేల సంవత్సరాలకు పూర్వమే తెలంగాణలో ప్రపంచంలోనే అత్యంత మేలు రకమైన ఉక్కు తయారీ కావడంతోపాటు ప్రపంచంలోని పలు దేశాలకు ఎగుమతి చేసేవారట" ఈ అంశాలతోపాటు ఎంతో విలువైన సమాచారాన్ని వూట్జ్ ది ఫర్గాటెన్ మెటల్ క్రాఫ్ట్ ఆఫ్ డెక్కన్ అనే గ్రంధంలో పేర్కొన్నారు. తెలంగాణా కేవలం సాంస్కృతికంగా, చారిత్రకంగా ఉన్నత చరిత్ర కలిగిన తెలంగాణలో అత్యంత నాణ్యమైన ఉక్కు లోహం కూడా ఉత్పత్తి చేసేదని ఆధారాలతో సహా రూపొందించిన ఈ పుస్తకం మంచి పరిశోధనా గ్రంధం గా ఉపయోగపడుతుందని అన్నారు. ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ, ప్రస్తుత నిచ్చెనమెట్ల సమాజంలో అద్భుత కళాకారులుగా, నిర్మాణ ప్రతిభ వున్నా విశ్వబ్రాహ్మలు శూద్రులుగా విభజించబడి అణగారిన కులాలుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజానికి నాగరికత నేర్పిన విశ్వ బ్రాహ్మణుల గొప్పతనంపై ఈ గ్రంధంలో అద్భుతంగా పేర్కొన్నారని అన్నారు. గ్రంథ రచయిత శ్రీపెరంబుదూరు జైకిసాన్ తెలంగాణాలో ఉక్కు లోహ పరిశ్రమ పరిణామంపై వివరించారు. ఆంగ్లంలో వూట్జ్ అని పిలిచే ఉక్కును భారత దేశంలో అత్యంత పదునైన ఆయుధాలు తయారు చేయడానికి ఉపయోగించేవారు. ఈలోహం అధిక కర్బనం కలిగిఉంటుంది. ఇది, ఇనుములాగా మెత్తనైనా లోహం కాదు. ఇనుప ముక్కలను అతి ఉష్ణోగ్రత దగ్గర కరిగించి కర్బనం జోడించి ఉక్కుగా తయారు చేస్తారు. దీనితోనే కత్తులు, చాకులు, పదునైన ఆయుధాల తయారీకి ఉపయోగించేవారు. ఈ ఉక్కును గుజరాత్ లోని క్యాచ్ ఓడరేవుద్వారా పర్షియన్ జలసంధి మీదుగా డమాస్కస్ కు రవాణా చేయబడి సిరియాలో ఆయుధాలు తయారు చేసేవారు. కచ్ మీదుగా ఎగుమతి చేసినందున ఈ లోహాన్ని కచ్చి లోగా పిలిచే వారట. 1750 లో డమాస్కస్ లో మన లోహంతో కత్తులు, ఆయుధాల తయారీ నిలిచిపోయిందని ఈ గ్రంధంలో సవివరంగా తెలిపారు.మహమ్మద్ ప్రవక్త వాడిన ఖడ్గాన్ని 'మొహాన్నద్' అని పిలిచేవారు. మొహాన్నది అంటే మంచి భారతదేశం ఉక్కుతో తయారుచేసిన ఖడ్గమని అర్థం. ఇక, మనదేశంలో గుప్తుల కాలం క్రీ.శ. 400 లో నిర్మించిన ఢిల్లీ ఇనుప స్తంభం, ఒడ్రిస్సాలోని కోణార్క్ దేవాలయం లో సుమారు 50 నుండి 60 టన్నుల బరువైన దాదాపు 60 ఇనుప స్తంభాలు, ఇప్పటికీ కానవచ్చే ఎన్నో ఫిరంగులు తుప్పుపట్టకుండా ఉంది మన పూర్వీకుల లోహ నైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. లి%ఔశీశీఓ ఎష్ట్రవ ఖీశీతీస్త్రశీవఅ వీఝశ్రీ జతీుఓ శీట ణవఎఝఅ% అనే ఈ పుస్తకంలో మొదటి అధ్యాయంలో తెలంగాణ సంక్షిప్త చరిత్ర, ఈ ప్రాంతంలోని ఉక్కు భౌతిక సంస్కృతీ, వివిధ ప్రాంతాల్లో తుప్పుపట్టని ఉక్కు స్తంబాలు, ఫిరంగులు, విశ్వా కర్మల వృత్తి నైపుణ్యం తదితర అంశాల గురించి వివరించారు. రెండు అధ్యాయంలో తెలంగాణాలో పెద్ద రాతి సమాధుల యుగంగురించి, క్రీ.పూ. 6 వేలసంవత్సరాల నాడు ఇక్కడ కనిపించే ఇనుప సంస్కృతిని వివరించారు. మూడవ అధ్యాయంలో తెలంగాణలో అధికంగా ఉక్కు ఆధారిత వస్తువులు తయారయ్యే గ్రామాలు, చిన్న పట్టణాల గురించి వివరించారు.

# సభకు వేలాదిగా తరలివచ్చి విజయవతం చేయండి

## - ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



వాయిస్ టుడే/యాదగుట్ట: యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామ వేదికగా సుమారు 1500కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర శాఖల మంత్రులు రానున్న నేపథ్యంలో బహిరంగ సభ స్థలాన్ని, ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ జూన్ 6 వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,అలేరు నియోజకవర్గ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం కోసం వస్తున్న సందర్భంగా సభ స్థలాన్ని, ఏర్పాట్లును పరిశీలించడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రతి నియోజకవర్గ అభివృద్ధి కృషి చేస్తానని తెలిపి వాటిని ఆచరణలో చూపిస్తున్నారని అన్నారు.ఈ మెరుకు ప్రతి ఎమ్మెల్యే తో మాట్లాడి కొన్ని సంవత్సరాలుగా శాశ్వతంగా నిలిచిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలపడం జరిగిందన్నారు.

ఆలేరు నియోజకవర్గానికి 1500 కోట్ల రూపాయల తో అభివృద్ధి పనుల కోసం శంకుస్థాపన చేయడం జరుగుతుందని. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ ప్రజల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెర మంత్రులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

ఈ మేరకు ఆలేరు నియోజకవర్గం నుండి 6 తారీకు జరగబోయే బహిరంగ సభలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా కాకుండా భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున భువనగిరి నియోజకవర్గం నుండి యువకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున వస్తున్నట్లు తెలిపారు.

30 ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న గంధమల్ల ప్రాజెక్టు 700 కోట్లతో, ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి 200 కోట్లతో, యాదాద్రి మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం 183 కోట్లతో, యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధి కోసం 100కోట్లతో ,CRR- MRR _R&B నిధులు 80 కోట్ల రూపాయల తో, యాదగిరిగుట్టలో వేద పాఠశాల నిర్మాణానికి 46 కోట్లతో, వేర్ హౌస్ గోదాముల 20 కోట్లతో, కొలనుపాక, కాల్వపల్లి, హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాల కోసం 15 కోట్లతో, అదేవిధంగా మోటకొండూరును కేవలం మండలంగా చేసి గత ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదని, అందుకే ఈ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల కోసం మూడు ప్రభుత్వ కార్యాలయాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు.

వీటన్నింటిని శంకుస్థాపన చేసేందుకు జూన్ 6వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర మంత్రులు తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామానికి రానున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆలేరు నియోజకవర్గం ఉమ్మడి నల్గొండ నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు ,ప్రజాప్రతినిధులు, యువకులు, తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పిలుపునిచ్చారు.



## మహిళా సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది

**కోటి మహిళలను కోటీశ్వరులు చేయాలనేది ప్రభుత్వ ఆలోచన**

**సిద్ధార్థ నగర్ అభివృద్ధికి మరింత కృషి చేస్తా..**

**రాణి రుద్రమ దేవి మహిళ భవన్ ప్రారంభంలో ఎమ్మెల్యే నాయిని**

కాజీపేట, వాయిస్ టుడే: మహిళా సాధికారత కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. గురువారం కాజీపేట 61 వ డివిజన్ పరిధిలోని సిద్ధార్థ నగర్ లో 22.60 లక్షల రూపాయలతో నిర్మించిన రాణి రుద్రమ దేవి మహిళా భవన్ ను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరూ ఐకమత్యంతో అనతికాలంలోనే మహిళా భవనాన్ని నిర్మించి ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రతి కాలనీలో కూడా అభివృద్ధి పై ప్రతినిధులకు కాలనీ వాసులు సహకరిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ప్రతి కాలనీలలో కాలనీ అభివృద్ధి కమిటీలు అవసరమని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు. గతంలో 50 లక్షలు పై చిలుకు నిధులు రాని 61 వ డివిజన్ కి దాదాపు 3 కోట్ల పై నిధులు కేటాయించి సీసీ రోడ్లు మరియు సీసీ డ్రైన్ నిర్మాణాలు చేపట్టామని గుర్తు చేశారు. అర్థవంతంగా నిలిచిపోయిన కాజీపేట బ్రిడ్జి పునర్నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి 14 కోట్ల నిధులను మంజూరు చేసి పనులను ప్రారంభించామని అన్నారు. నియోజకవర్గ ప్రజలు ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. గతంలో జరిగిన అభివృద్ధి, గడిచిన 16 నెలలుగా జరిగిన అభివృద్ధి పనులపై తేడా గమనించాలని సూచించారు. డివిజన్ లలో సిబ్బంది కొరత ఉందని స్థానికులు కోరగా ఇటీవలే కౌన్సిల్ లో తీర్మానం చేసి పంపామని, రానున్న వర్షాకాలం నాటికి సరిపడా సిబ్బందిని నియమిస్తామని హామీ ఇచ్చారు. తమ కాలనీలో అభివృద్ధి కోసం కృషి చేసిన సందర్భంగా కాలనీ పెద్దలు, అభివృద్ధి కమిటీ సభ్యులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని శాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పేదల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుంది

**బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ దృష్టికి చిరు వ్యాపారుల కష్టాలు**

**చిరు వ్యాపారుల జీవనోపాధిని దెబ్బతీసిన కాంగ్రేస్**

**జీవనోపాధిని దెబ్బతీసే హక్కు ప్రభుత్వానికి లేదు**

**- మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**



హనుమకొండ, వాయిస్ టుడే: ఓరుగల్లు నగరంలోని చిరు వ్యాపారులకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని, చిరు వ్యాపారులకు న్యాయం జరిగే వరకూ బీఆర్ఎస్ పార్టీ న్యాయపోరాటం చేస్తుందని మాజీ ఛీఫ్ విప్ హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హనుమకొండ కు చెందిన చిరు వ్యాపారులలు హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో గురువారం బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ ప్రతినిధులను దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో కలిశారు. ఈ సందర్భంగా బాధితులు బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు సోమా భరత్ కుమార్ తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. హనుమకొండ పట్టణంలో జీవనోపాధి కోల్పోయిన వందలాదిమంది చిరు వ్యాపారుల కష్టాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లో దాదాపు 500 మందికి పైగా చిరు వ్యాపారుల జీవనోపాధిని దెబ్బతీసిందని, కాజీపేట నుంచి వరంగల్ రైల్వే స్టేషన్ వరకు ప్రధాన రహదారి వెంట ఉన్న చాలా మంది చిరు వ్యాపారుల వ్యాపార సముదాయాలు తొలగించారని ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ ప్రతినిధులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ చిరు వ్యాపారుల చట్టం 2014 ప్రకారం చిరు వ్యాపారుల జీవనోపాధిని దెబ్బతీసే హక్కు ఈ ప్రభుత్వానికి లేదని అన్నారు. కాంగ్రెస్ హయాంలో పేదలపై ప్రతాపం చూపుతూ పెద్దల మెప్పు కోసం పని చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు నాయిని రవి, చిరు వ్యాపారుల సంఘం నాయకులు ఇస్మాయిల్, బాధితులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో గ్యాస్ లీక్.. పరుగులు తీసిన ప్రయాణికులు



వాయిస్ టుడే ప్రతినిధి జూన్ 5 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం చౌటపెల్లి క్రాసింగ్ వద్ద హుస్నాబాద్ నుంచి ఆలేరు, జనగాం వెలుతున్న ఆర్టీసీ బస్సు ఒక్కసారిగా ఆగిపోయింది. బస్సులోని ప్రయాణికులు అరుపులు, కేకలు వేస్తూ పరుగులు తీశారు బస్సులో ఎవరో గ్యాస్ సిలిండర్ తీసుకు వస్తున్నారని, అది లీక్ అయి ముక్కులు పగిలేలా వాసన వస్తుందని, ఏ క్షణమైనా పేలుతుందంటూ అరవసాగారు. బస్సులో చిన్న పిల్లలు, వృద్ధులు ఉన్నారని చూడకుండా ప్రయాణికులు అరుస్తూ బస్సు దిగి పరుగులు పెట్టారు. ఒక యువకుడు చేయి సంచితో మెల్లగా బస్సు దిగుతుండగా డ్రైవర్, కండక్టర్ గుర్తించారు. అతని సంచిలో అతి భయంకరమైన యాసిడ్ క్యాన్ ఉంది. అది లీక్ కావడంతో గ్యాస్ లీక్ అని ప్రయాణికులు పరుగులు తీశారు. అతిగా మద్యం సేవించి ఉన్న ఆ యువకుడు సంచి చేత పట్టుకుని పక్క నుంచి వెళ్తున్న ఆటో ఆపి అందులో వెళ్లాడు. అతను వెళ్లిపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. బస్సులోకి ప్రయాణీకులు ఎక్కి అక్కడినుండి తాపీగా నిష్క్రమించారు.



## ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోవాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**ధర్మసాగర్ మండలం లో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలన**

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి పరిధిలోని సయ్యద్ నగర్ లో పలువురు లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు కొనసాగుతుండగా వాటిని అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాలకు ఇప్పటివరకు ఎంత ఖర్చయిందని, నిర్మాణ సామగ్రిని ఎక్కడి నుంచి తెచ్చుకుంటున్నారని, ఎప్పటిలోగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకుంటారని లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల పురోగతి, బిల్లుల చెల్లింపు తదితర వివరాలను స్థానిక పంచాయతీ కార్యదర్శి జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ డీఈ సిద్ధార్థ నాయక్, ధర్మసాగర్ ఎంపీడీవో అనిల్ కుమార్, ఇతర అధికారులతో పాటు ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కమిటీ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఈనెల 6 న మున్సిపాలిటీలో ఉచిత మెగా వైద్య శిబిరం

**మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్**




వాయిస్ టుడే తొర్రూర్ జూన్ 5: ఈనెల 5న తొర్రూర్ మున్సిపాలిటీలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా రేపు తోర్రూర్ మున్సిపాలిటీ యందు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యొక్క సదవకాశాన్ని మున్సిపల్ సిబ్బంది. మెప్మా సిబ్బంది. అంగన్వాడీలు. మరియు పట్టణ ప్రజలందరూ సకాలంలో విచ్చేసి. సద్వినియోగం చేసుకోగలరని అన్నారు. తొర్రూర్ గవర్నమెంట్ హాస్పిటల్ కి చెందిన మెడికల్ ఆఫీసర్లు మున్సిపాలిటీలో అందుబాటులో ఉంటారని కావున పట్టణ ప్రజలందరూ ఈ యొక్క మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## యాంటి డ్రగ్స్ నివారణ కరపత్రాలు ఆవిష్కరించిన తొర్రూర్ ఎస్సై జీ ఉప్పేందర్, అధ్యక్షులు మంగళపెల్లి హుస్సేన్




వాయిస్ టుడే తొర్రూర్ జూన్ 5: తొర్రూర్ డివిజన్ జూన్ 05 గురువారం స్థానిక మున్సిపాలిటీ కేంద్రంలో మహబూబాబాద్ జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్, టీం సభ్యులు కలిసి ఈ రోజు పోలీస్ స్టేషన్ లో కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది, ఈ సందర్భంగా అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ, త్వరలో డివిజన్ స్థాయి లో డ్రగ్స్ పై యువతి యువకులకు విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తామని అన్నారు,ఈ కార్యక్రమంలో, తొర్రూర్ డివిజన్ ప్రెసిడెంట్ పల్లెర్ల రమేష్, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు గంధం లాలయ్య, గొల్లపల్లి మహేష్, మహబూబాబాద్ జిల్లా సోషల్ సర్వీస్ టీం సభ్యులు గార వీరస్వామి, ఖమ్మం పాటి రాంబాబు,శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు,

## ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా నడిపెల్లి వెంకటేశ్వరరావు



వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 05: ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంఘం నూతన అధ్యక్షులు గా ఎన్నికైన నడి పెల్లి వెంకటేశ్వరరావు గురువారం నాడు బాధ్యతలు తీసుకున్న సందర్భంగా నాయుడు పెట్రోల్ పంపు ఏరియా లోని శ్రీ వినాయక కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పోలుసాని సుభాష్ రావు మరియు ప్రహ్లాద రావు ఇరువురు నూతన అధ్యక్షుడు వెంకటేశ్వరరావు ను మర్యాద పూర్వకంగా కలసి అధ్యక్షులు అలాగే కార్యవర్గ సభ్యులందరికీ తమ శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుభాష్ రావు మాట్లాడుతూ సంఘం నీ సంబందించి ఎక్కువ మొత్తంలో సభ్యత్వలు చేపించాలని మరియు వెలమ సంక్షేమ సంఘానికి ఫంక్షన్ హాల్ మరియు లైబ్రరీ ని ఏర్పాటు చేయాలనీ ఈ సందర్బంగా నూతన అధ్యక్షులు న్ని కోరడమైనది ఈ విషయంపై వెంకటేశ్వరరావు సానుకూలంగా స్పందించి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.

## మంత్రి కొండా సురేఖకు స్వల్పఆస్వస్థత



వరంగల్ (వాయిస్ టుడే) జూన్ 5 దేవాదాయ ధర్మాదాయశాఖ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ విరామం లేకుండా గత కొద్ది రోజులుగా వరంగల్ ఈస్ట్ నియోజకవర్గంలో విస్తృతంగా కార్యక్రమాలకు హాజరు కావడం (గురువారం) ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాదు పీసీబీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రొగ్రాంలో పాల్గొనడం జరిగింది అటు తర్వాత సచివాలయంలో జరిగే క్యాబినెట్ సమావేశానికి హాజరు అయ్యేందుకు అవసరమైన డేటాను అధికారుల నుంచి సేకరిస్తున్న నేపథ్యంలో సకాలంలో ఆహారం తీసుకోలేకపోయారు. ఈ నేపథ్యంలోనే మంత్రి కొండా సురేఖ సచివాలయంలో కళ్ళు తిరిగి కిందపడిపోయారు స్వల్ప అస్వస్థతకు గురి అయ్యారు. అయితే ఎటువంటి ఆందోళన అక్కర్లేదని వైద్యులు స్పష్టం చేశారు. అనంతరం అక్కడే వైద్యులు ప్రథమ చికిత్సను మంత్రి కొండా సురేఖకు అందించారు. విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు.సీఎం రేవంత్ రెడ్డి మంత్రి చెంతకు వచ్చి పరామర్శించారు. కొద్ది సేపు మంత్రి సురేఖ వద్దనే ఉండి ఆమె యోగక్షేమాలు సీఎం రేవంత్ రెడ్డి వైద్యులను అడిగి తెలుసుకోగా ఒకటి, రెండు రోజులు విశ్రాంతి తీసుకుంటే సరిపోతుందని వైద్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెప్పారు. కాగా ఆరోగ్యం పట్ల జాగ్రత్త తీసుకోవాలని ఇంటికి వెళ్ళి విశ్రాంతి తీసుకోవాలని మంత్రి సురేఖకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

ఈ నేపథ్యంలో మంత్రి సురేఖ విశ్రాంతి తీసుకునేందుకు తన హైదరాబాద్ నివాసానికి వెళ్ళారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ తన ఆరోగ్య విషయం మీద తన వరంగల్ ఈస్ట్ నియోజకవర్గవాసులు జిల్లాకు చెందిన ప్రజలు కార్యకర్తలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి సురేఖ ఉద్ఘాటించారు. గత కొన్ని రోజులు బిజిబిజి షెడ్యూల్ నేపథ్యంలో ఆహారం సకాలంలో తీసుకోకపోవడంతోనే ఇబ్బంది తలెత్తిందని సురేఖ చెప్పుకొచ్చారు. ప్రస్తుత పరిస్థితుల సందర్భంగా తన ఆరోగ్య నిమిత్తం వాకబు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ కార్యకర్తలకు మిత్రులు, సోదరులందరికీ మంత్రి సురేఖ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.



## కరాటే విజేతలను అభినందించిన ఎంపీ కావ్య

### ఆత్మరక్షణ కొరకు విద్యార్థులకు కరాటే తప్పనిసరి

కాజీపేట, వాయిస్ టుడే: ఆత్మరక్షణ కొరకు కరాటే తప్పనిసరని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు మంచి నైపుణ్యం ప్రదర్శించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సంపాదించాలన్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్రం, హరిద్వార్ లో ఇటీవల జరిగిన అంతర్జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన హనుమకొండ జిల్లా %దీవీ=% కరాటే అకాడమీకి చెందిన విద్యార్థులను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అభినందించారు. కుమతి, కటాస్ విభాగంలో విజేతలుగా నిలిచిన 6 మంది విద్యార్థులను ఎంపీ సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ బాలికలు చదువుతో పాటు, వారు ఆపద సమయంలో తమను తాము రక్షించుకునేందుకు కరాటే లాంటి సెల్ఫ్ డిఫెన్స్ ఎంతో అవసరమని ఎంపీ అన్నారు. ప్రతిభావంతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. శిక్షణ కల్పిస్తున్న కరాటే మాస్టర్ లను ఎంపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ కరాటే రిఫరి సంతోష్, మరియు కరాటే కోచ్ లు గణేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీ సంక్షేమ సంఘం 27వ వార్డు మహిళా అధ్యక్షురాలు నియామకం

హుజూర్ నగర్ జూన్ 05 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలోని 27 వార్డు జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలుగా రావినూతల ఇందిరమ్మ నీ నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్ నగర్ నియోజకవర్గం అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు గురువారం పట్టణంలోని బీసీ భవన్లో నియామక పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలలో మహిళలకు కేటాయించే రిజర్వేషన్ లో బీసీ మహిళలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలన్నారు. బీసీ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని గ్రామీణ ప్రాంతాల్లో బీసీ మహిళ చైతన్య పరుస్తూ ఒక బలమైన శక్తిగా మహిళలు ఎదగాలన్నారు. దానిలో భాగంగానే హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 28 వార్డులలో వార్డు మహిళ అధ్యక్షులను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షురాలు గూడపు దీప, పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి, చిలక రాజు అజయ్ కుమార్, వార్డు అధ్యక్షులు బండి నాగేశ్వరరావు,యుగంధరాచారి, శెట్టి శ్రీనివాస్, కొత్తూరి బ్రహ్మచారి, వేముల అఖిల్, వట్టికూటి శ్రీనివాస్ గౌడ్, కొట్టు శేఖర్, వెంకటరత్నం, క్రాంతి కుమార్, బ్రహ్మచారి, కర్నేకృష్ణ వై లింగరాజు ,వెంకటరమణ, రాగి రాజశేఖర్ ,ఓరుగంటి మధు తదితరులు పాల్గొన్నారు.



## రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది

### టిఆర్ఎస్ అధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్ రెడ్డి

వాయిస్ టుడే ప్రతినిధి జూన్ 5 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణం బి ఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకోవడం లో పూర్తి గా విఫలం అయింది...బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సుద్దల చంద్రయ్య అయిలేని మల్లికార్జున రెడ్డి ,,,

కాంగ్రెస్ పారీ అధికారం రావడానికి రైతులకు అనేక హామీలు ఇచ్చి వాటిని నేటివరకు కుడా పూర్తి స్థాయి లో నెరవేర్చలేదు అని బి ఆర్ యస్ పార్టీ నాయకులు ఆరోపించారు కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి పదిహేడు నెలలు గడిచిన రైతులకు గురించి అలోచించడం లేదు పంట రుణాలు నామమాత్రంగా మాపి చేసి గొప్పలు చెప్పుకు%శీ%ట్టున్నారు అదేవిధంగా రైతు భరోసా పై రైతులు కళ్ల లో ఒత్తులు పెట్టుకొని చుసినట్టు చూస్తున్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుడు ఇప్పుడు అని కాలం గడుపుతుంది అకాల వర్షాల తో వేలాది ఎకరాలలో పంటలు నష్టపోయినారు దానికి ప్రభుత్వం నష్టపరిహారం కింద ఇస్తా అన్న పదివేలు రూపాయలు కుడా ఇవ్వడం లో ఆలస్యం చేస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతులు ఎప్పుడో విశ్వాసం కోల్పోయినారు అందుకోసమే రైతుల దృష్టి మళ్ళీ%శీ%చడం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనేక ప్రయత్నలు చేస్తుంది అన్నట్టు కనబడుతుంది కనపడలేదు. కనీసం ఇప్పటికైన ప్రభుత్వం రైతుల గురించి ఆలోచించి ఎన్నికల్లో హామీలను నెరవేర్చలాని బి ఆర్ యస్ పార్టీ డిమాండ్ చేస్తుంది ఈ విలేకరుల సమావేశం లో బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సూద్దల చంద్రయ్య అయిలేని మల్లికార్జున రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి ఇంద్రల సారయ్య యూత్ అధ్యక్షులు మేకల వికాస్ యాదవ్ గోపగోని అరవింద్ గౌడ్ పాలుగోన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరే విధంగా సమిష్టిగా కలిసి పని చేద్దాం

**అవినీతికి తావు లేకుండా లబ్ధిదారుల ఎంపిక**

**90శాతం అర్హులైన**

**పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు**

**పాత, కొత్త అనే విషయాన్నీ మర్చిపోవాలి**

**నియోజకవర్గంలో**
**భిన్న నాయకత్వాలు అవసరం లేదు**



ఉమడి వరంగల్, వాయిస్ టుడే: రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరే విధంగా మనందరం సమిష్టిగా కలిసి పని చేద్దామని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. జఫర్ గడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జఫర్ గడ్ మండల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో కలిసి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను, మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ ద్వారా మంజూరు అయిన 4కోట్ల 86లక్షల 40వేల రూపాయల రుణాలను మహిళా సంఘాలకు అందజేశారు. అనంతరం జఫర్ గడ్ మండల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పిసిసి పరిశీలకులు లింగం యాదవ్ తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గంలో 90శాతం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, ఎక్కడా అవినీతి లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని ఇందుకు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు, గ్రామ, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాలలో అందరి సమన్వయం చేసుకొని సమిష్టి నిర్ణయంతో లబ్ధిదారుల ఎంపిక జరగాలని అన్నారు. వచ్చే మూడు ఏళ్లలో అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని హామీ ఇచ్చారు. ఎక్కడా ఎవరికీ లంచం ఇవ్వొద్దని సూచించారు. మన ఆలోచన అంతా నియోజకవర్గ అభివృద్ధిపైనే ఉండాలని, మన సంకల్పానికి ఏదీ అడ్డు కాకూడదని వెల్లడించారు. ఎంత కలుపుకుపోవాలని చూసినా ఇంకా కొంత అభిప్రాయ బేధాలు ఉన్నాయని, వాటిని పక్కన పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. నియోజకవర్గంలో మన బలం పెరిగిందని, చిన్న చిన్న కారణాలతో బలహీనం చేసుకోవద్దని కోరారు. అందరం కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నామని పాత, కొత్త అనే విషయాన్నీ మర్చిపోవాలని సూచించారు. నాకు, పార్టీకి కావాల్సింది సమర్థవంతమైన నాయకత్వమని స్పష్టం చేశారు. ఏఐసిసి, పిసిసి ఆదేశాల మేరకు పనిచేసే వారు కావాలని తెలిపారు. నియోజకవర్గంలో భిన్న నాయకత్వాలకు చోటు లేదని, అలాంటి అవసరం కూడా లేదని పేర్కొన్నారు.

గతంలో పదవులు, పథకాలు అమ్ముకున్నారని, కానీ ఇప్పుడు అలా కాదని అన్నారు. ఎదుటి వారు తప్పుచేశారని మనం చేయవద్దని, మనం నిజాయితీగా పని చేద్దామని, పేదవాళ్లకు అందుబాటులో ఉంటూ వారికీ సహాయం చేద్దామని పిలుపునిచ్చారు. పార్టీ పరిశీలకుల నిర్ణయం మేరకే పదవులు ఉంటాయని, ఎవరి సామర్థ్యాన్ని బట్టి వారికీ అవకాశాలు వస్తాయని అన్నారు. అందుకు ప్రతీ ఒక్కరూ పార్టీ పరిశీలకులకు సహకరించాలని కోరారు. అందరిని కలుపుకొని సమన్వయం చేసుకోవాలని సూచించారు. నిష్పక్షపాతంగా ప్రజలకు సేవ చేసే వారిని గ్రామ, మండల స్థాయిలో రాజకీయంగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. నిజాయితీగా పని చేసే వాళ్ళు మాత్రమే ముందుకు రావాలని తెలిపారు. మనందరం కలిసి నియోజకవర్గంలో, మండలంలో, గ్రామంలో పార్టీని బలోపేతం చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో, తహసీల్దార్, ఎంపిడివో, ఇతర అధికారులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఉమెన్ ఫర్ ట్రీస్ కార్యక్రమం

### కార్యక్రమంలో పాల్గొన్న పురపాలక సంఘం అధికారులు



వాయిస్ టుడే ప్రతినిధి జూన్ 5 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు కమిషనర్ ఆదేశాల మేరకు 100 రోజుల కార్యక్రమాల కార్యచరణలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా %షశీఎవఅ టశీతీ ౯తీవవం% కార్యక్రమంలో భాగంగా పల్లె చెరువు వద్ద శ్రీ హనుమాన్ %వాం+% వారు మున్సిపల్ అధికారులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది.అనంతరం పల్లె చెరువు వద్ద శ్రమదాన కార్యక్రమం చేయడం జరిగింది.మరియు మిషన్ భగీరథ ట్యాంక్ వద్ద క్లోరినేషన్ టెస్ట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ సంపత్ రావు సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, వన మహోత్సవ సూపర్వైజర్ శంకర్ , %రూణవీజ% సంతోషి మాత గారు,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రవి కుమార్ , వార్డ్ ఆఫీసర్లు, మెప్మా ఆర్పీలు జవాన్ ప్రభాకర్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షునికి పరామర్శ

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/ రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, టీయూడబ్ల్యూజే, ఐజేయూ జిల్లా ఉపాధ్యక్షులు మజీద్ గత నెల 12వ తేదీన ప్రమాదవశాత్తు పడిపోయి కుడి కాలు ఫ్రాక్చర్ కావడంతో గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా డబ్ల్యూడబ్ల్యూజే ( ఐజేయు) అధ్యక్షులు దండి సంతోష్ కుమార్ తో పాటు జిల్లా పాలకవర్గం పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సంతోష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని జర్నలిస్టులు అందరూ బాగుండాలని కోరుకుంటున్నామన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు మజీద్ ప్రమాదానికి గురైన విషయం ఆలస్యంగా తెలిసినందున రాలేకపోయామన్నారు. జర్నలిస్టులు సమాజానికి, ప్రభుత్వానికి చేసే సేవలు చాలా విలువైనవి అన్నారు. జర్నలిస్టులు అందరూ ఆరోగ్యంగా ఉంటే సమాజానికి ఎంతో ఉపయోగపడతారన్నారు. అందరికీ మంచి చేసే జర్నలిస్ట్ మజీద్ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నామని అన్నారు. ఆర్గనైజింగ్ సెక్రెటరీ మహేష్, కార్యవర్గ సభ్యులు కట్టెల బాబు, సీనియర్ జర్నలిస్టులు శ్రీహరి, తోట అనిల్, సిరిసిల్ల ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు చౌటపల్లి వెంకటేష్ఆర్గనైజింగ్ సెక్రెటరీ మహేష్, సీనియర్ జర్నలిస్టులు శ్రీహరి, తోట అనిల్, సిరిసిల్ల ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు చౌటపల్లి వెంకటేష్ లు పాల్గొన్నారు.

# రైతు మహోత్సవ కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలి

## సిద్ధిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి

వాయిస్ టుడే ప్రతినిధి జూన్ 5 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో రేపు జరగబోయే అనగా ఈనెల 6, 7, 8 తేదీలలో రైతు మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించే ఉస్నాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీనిలో చేస్తున్న ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లానే కాకుండా కరీంనగర్, హనుమకొండ, జనగామ జిల్లాల నుండి రైతులను ఈ కార్యక్రమానికి తీసుకువచ్చి సాంకేతిక పరికరాలు, పరిజ్ఞానం, సాంకేతికత కూడిన వ్యవసాయం ఏ విధంగా చేయాలి, వాణిజ్య పంటలు ఏ విధంగా ఉంటాయి. ఆయిల్ ఫామ్ పంటలు పండించడం ఎలా అనేవి వర్క్ షాప్స్, డెమో ద్వారా రైతులకు వివరించడం జరుగుతుందని అన్నారు. ఇలా రైతులే కాకుండా ఫార్మర్స్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్స్, శాస్త్రవేత్తలు, వ్యవసాయ కాలేజీల నుండి ప్రొఫెసర్స్, వివిధ వ్యవసాయ సంబంధిత కంపెనీల ప్రతినిధులు, వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ, పశుసంవర్ధక శాఖల అధికారులందరూ ఇందులో భాగస్వాములు అవుతున్నారన్నారు. మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతు వేదిక క్లస్టర్ల నుండి జిల్లాలోని అన్ని రైతు వేదికల ద్వారా రైతులను మొబలైజ్ చేసి 6,7,8 తేదీలలో నిర్వహించే ఈ కార్యక్రమానికి బస్సుల ద్వారా రైతులను తీసుకురావడనికి ఏర్పాట్లు చేస్తున్నాము. అదేవిధంగా ఇక్కడ 134 స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నాము. 6, 7, 8 తేదీలలో రైతులు రాగానే వాటిని సందర్శించి అవగాహన పెంచుకొని, ఫామ్ మెకానైజేషన్ కు సంబంధించిన పరికరాలను ఏర్పాటు చేయడం జరిగింది. లేటెస్ట్ టెక్నాలజీ పై రైతులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. 1000 నుండి 1500 మంది రైతులు సౌకర్యం వంతంగా కూర్చునే సీటింగ్, ఎల్ఈడి స్క్రీన్స్, కూలర్లు మరియు ఏసీ సౌకర్యంతో ప్రత్యేకంగా సిద్ధం చేసిన రైన్ ప్రూఫ్ జర్మన్ హాంగర్ టెంట్ లో ప్రతి అరగంటకు ఒక సెక్షన్ చొప్పున వర్క్ షాప్ నిర్వహించి వ్యవసాయ సంబంధిత వివిధ అంశాల పైన ఆయా నిపుణులతో వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులకు డెమో చూపించడం వారికి అర్థమయ్యే రీతిలో చెప్పడం జరుగుతుందని, రైతులకు త్రాగునీరు, మరుగుదొడ్డి, మధ్యాహ్న భోజనం సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని, వేల మంది రైతులు మరియు ఇతరులు ఈ కార్యక్రమానికి వస్తున్నందున ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా పోలీస్ శాఖకు సూచనలు ఇవ్వడం జరిగింది. విద్యుత్



సరఫరా లో సమస్య రాకుండా విద్యుత్ శాఖ వారికి, ముందస్తు జాగ్రత్తల కోసం ఫైర్ సర్వీస్ వారికి, త్రాగునీరు కోసం ఆర్డబ్ల్యూఎస్ వారికి, శానిటేషన్ పనుల కోసం మున్సిపాలిటీ, ప్లాస్టిక్ నియంత్రణ కొరకు స్టీల్ ప్లేట్లు మరియు స్టీల్ ప్లేట్లను ఏర్పాటుకు పంచాయతీ సిబ్బందికి, భోజనాల కోసం డిఆర్డిఏ ను ఆదేశించడం జరిగిందన్నారు. ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం అందరూ ఈ కార్యక్రమానికి సహకరించి రైతులకు మేలు జరిగేలా చూడాలన్నారు.

మొదటిరోజు 6 ఆరవ తేదీ నాడు 4500 మంది రైతులతో పాటుగా శాస్త్రవేత్తలు, తదితరులు మొత్తం 6500 మంది పాల్గొంటారని, ఏడవ తేదీ నాడు 4,000 మంది, 8 తేదీ నాడు 4000 మందిని అంచనా వేస్తున్నామని, ఈ కార్యక్రమానికి ఇప్పటికే రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు ముఖ్య అతిథులుగా వస్తున్నారని వారితోపాటు ఇతర ప్రజా ప్రతినిధులను కూడా వ్యక్తిగతంగా ఆహ్వానం పలికామని వారి వీలును బట్టి వచ్చే అవకాశం ఉందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు.

# గ్రామాలలో ఏబిసిడి డ్రైవ్‌లు నిర్వహించాలి

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 5: జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఏబిసిడి డ్రైవ్ లు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఏబిసిడి డ్రైవ్, భూభారతి రెవెన్యూ సదస్సులు, బక్రీద్ పండుగ ఏర్పాట్లు, ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక సరఫరా, బడిబాట గ్రామసభల నిర్వహణ వనమహోత్సవ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో ఏబిసిడి డ్రైవ్ పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు.

ఏ – అజొల్లా పెంపకం పశువులకు పోషకాహారం అందించేందుకు అజోల్లా సాగు ప్రోత్సహించాలని దీనికి గాను గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తమ ఇంటి వద్దనే నిరుపయోగంగా ఉన్న డ్రమ్ములు, ట్యాంకులలో అజోల్ల సాగు చేపట్టే విధంగా అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు.

బి – బయోచార్ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు బయోచార్ తయారు చేసి వ్యవసాయంలో ఉపయోగించడం ద్వారా మట్టిలో జీవన సారాన్ని పెంచి, అధిక దిగుబడి సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు.

సి – కంపోస్టింగ్ మట్టి ద్వారా ఇటుకలు తయారీ పై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో ఇప్పటికే ఐదు యంత్రాలు అందుబాటులో ఉన్నాయని, ఇంకా ఐదు యంత్రాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. వీటి ద్వారా జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు మట్టితో ఇటుకలు తయారుచేసి ప్రహరీ గోడలు నిర్మించే విధంగా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు.

డి – డిగ్గింగ్ సోక్ పిట్ అన్ని ప్రధాన రహదారులు మరియు కార్యాలయాలలో రానున్న వర్షాకాలంలో ఎక్కడ నీరు నిల్వకుండా ప్రతి చోటా ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

ఫ్ – ఫామ్ పౌండ్స్ జిల్లావ్యాప్తంగా ప్రతి వ్యవసాయ క్షేత్రంలో ఫామ్ పౌండ్స్ నిర్మించాలని, రైతులు ఆర్థిక అభివృద్ధి చెందడానికి మొదటి అడుగుగా ఈ ఫామ్ పౌండ్స్ ఉపయోగపడతాయన్నారు.

భూభారతి రెవెన్యూ సదస్సులు వివిధ రకాల భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులకు వచ్చే రైతుల తో అధికారులు సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలన్నారు. ఎక్కువగా ఏ సర్వే నెంబర్లు సమస్యలు వస్తున్నాయో, ఎంతమంది వస్తున్నారు, దానికి గల కారణాలను నమోదు చేయాలన్నారు.

ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక సరఫరా గ్రౌండింగ్ పూర్తి అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎన్ని ట్రక్కుల ఇసుక అవసరం అవుతుందో ఎంపీడీవోలు తాసిల్దారులకు నివేదికల అందజేయాలన్నారు. తాసిల్దార్లు ఏడి మైన్స్ అధికారులు సమన్వయంతో అమ్మ ఇండ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుక రవాణాను ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని ఆదేశించారు. ఇసుక రవాణా కు సంబంధించి రిజిస్టర్ లో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు.

**బడిబాట**

రేపటినుండి ప్రారంభమయ్యే బడిబాట కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ప్రతి గ్రామంలో బడిబాట గ్రామసభలు నిర్వహించి విద్యార్థుల వివరాలు నమోదు చేయాలని, మధ్యలో బడి మానివేసిన పిల్లల వివరాలు నమోదు చేసి వారి తల్లిదండ్రులతో మాట్లాడి అర్హత కలిగిన తరగతుల్లో చేర్చే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**బక్రీద్ పండగ ఏర్పాట్లు**

బక్రీద్ పండగ నేపథ్యంలో ఎలాంటి సమస్యలు రాకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈద్గాల వద్ద మౌలిక వసతులు కల్పించి నమాజ్ వేళల్లో విద్యుత్ అంతరాయం లే కుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మసీదుల వద్ద పారిశుధ్య చర్యలు చేపట్టాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా వేస్టేజ్ కవర్లను పంపిణీ చేయాలన్నారు. తాగునీటి సరఫరాలో ఇబ్బందు లు రావద్దని, సమయానికి నీరు వచ్చేలా చూడాలన్నారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పండగ నిర్వహించుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

**వన మహోత్సవం**

జూలై 1 నుండి ప్రారంభమయ్యే వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడానికి అనువైన ప్రదర్శనలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. వనమహోత్సవంలో ప్రజలకు ఉపయోగపడే మొక్కలు మాత్రమే నాటాలని ఆదేశించారు. రాబోయే సంవత్సర కాలంలో జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వెదురు సాగు చేసే విధంగా పోడు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. మన జిల్లాలోని అన్నపురెడ్డిపల్లి గ్రామంలో వెదురు సాగు ద్వారా అధిక లాభాలు గడిస్తున్నారని వారిని ఆదర్శంగా తీసుకొని జిల్లా వ్యాప్తంగా అధికంగా వెదురు సాగు చేపట్టి ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందాలని కలెక్టర్ కోరారు. అటవీ భూమిని ఉపయోగించుకొని ఏ విధంగా అభివృద్ధి చెందవచ్చు పోడు రైతులకు తెలియజేశాల్సిన బాధ్యత అధికారుల మీద ఉందని కలెక్టర్ తెలిపారు.



## మేడేపల్లి గ్రామానికి ఉత్తమ అవార్డు ప్రధానం

**రాష్ట్రంలో మూడు గ్రామ పంచాయతీలకు మాత్రమే దక్కిన ఉత్తమ అవార్డులు.....**

**ఖమ్మం జిల్లాలో మేడేపల్లి గ్రామానికి దక్కిన ఉత్తమ అవార్డు....**

**పర్యావరణ అటవీ, దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ చేతులు మీదుగా అవార్డు తీసుకున్న కార్యదర్శి రమ్య...**

ముదిగొండ మండలం జూన్ 5 వాయిస్ టుడే : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం హైదరాబాద్ లో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలిలో పర్యావరణ అటవీ, దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు, ప్రశంస పత్రాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి రమ్య అందుకున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మేడేపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వినూత్న వ్యర్థాల నిర్వహణలో అమలు చేసిన అత్యుత్తమ పనితీరు, వర్మీ కంపోస్ట్ ఎరువు తయారీ, తడి–పొడి చెత్త సేకరణ, సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంకు సంబంధించిగాను ప్రతిష్టాత్మక అవార్డుతో పాటు ప్రశంసా పత్రం లభించింది. రాష్ట్రంలోనే కేవలం మూడు గ్రామ పంచాయతీలకుగా ఈ ఉత్తమ అవార్డులు దక్కించుకున్నారు. అందులో ఖమ్మం జిల్లా నుండి మేడేపల్లి గ్రామం ఎంపిక కావడం గర్వించదగ్గ విషయం. గతంలో మేడేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సామినేని రమేష్, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ గ్రామా అభివృద్ధికి, పర్యావరణ నియంత్రణలో కీలకపాత్ర పోషించారు. ఈ అవార్డు ఖమ్మం జిల్లాలోనే మేడేపల్లి గ్రామానికి రావటం చాలా సంతోషంకరంగా ఉందని, మేడేపల్లి గ్రామస్తులందరూ కలిసికట్టుగా ముందుకు రావటం వల్లనే ఈ అవార్డు మా గ్రామానికి రావడానికి సాధ్యమైందన్నారు. ఈ అవార్డు మా గ్రామానికి మరింత బాధ్యతలు తీసుకొచ్చిందని గ్రామస్తులందరూ భావిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి రమ్య మాట్లాడుతూ మేడేపల్లి గ్రామపంచాయతీకి ఉత్తమ అవార్డు లభించడం గర్వకారణం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రిన్సిపల్ సెక్రటరీ వాణీప్రసాద్, డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి టీ.జీ.పి.సి.బిలు సెక్రటరీ రమ్యను అభినందించారు. ఈ సందర్భంగా సహకరించిన జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్ ), డీపీవో, డి.ఎల్.పి.ఓ, డి.ఆర్.డి.ఓ, ఎంపీడీవో అధికారులు, ఎంపీఓ, సిబ్బందికి, గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు.

## భక్తుల విశ్వాసాన్ని నమ్మకాన్ని కాపాడుతాం



రాజన్న సిరిసిల్ల: వేములవాడ రాజన్న కోడెల గోశాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. గోశాలను పరిశీలించి, కోడెల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాజన్న కోడెలు అనారోగ్యంతో మరణించడం చాలా బాధాకరం. ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోడెల మృతి విషయంలో వాకబ్ చేసి రాష్ట్రస్థాయి అధికారులను పంపించడం జరిగింది. పశుసంవర్ధక శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్, ఆలయ ఈవో, సిబ్బందితో పాటు అన్ని విభాగాల అధికారులు గోవులను నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారు. సీజనల్ వ్యాధులు వర్షా కాలం రావడంతో అందులో కొన్ని కోడెలకు లంపి స్కిన్ వ్యాధి వచ్చినట్లు పశుసంవర్ధక శాఖ అధికారులు చెప్పారు. 16 మంది వైద్య సిబ్బంది కోడెలను పర్యవేక్షిస్తున్నారు. వైద్యధికారులు ఇచ్చిన సూచనలు సలహాలతో గోవులకు పచ్చి గడ్డి, ఇతర బలవర్ధకమైన ఆహార పదార్థాలను అందజేయడం జరుగుతుంది. కోడెల మృతి చాలా కలిసి వేసిందని అన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇప్పటికే 18 నుండి 20 కోడెలు అనారోగ్యం భారీ నుండి కుదుటపడి ఆరోగ్యంగా ఉన్నాయి భక్తులు కోడె మొక్కులు చెల్లించే క్రమంలో పాలు మరవని వాటిని, చిన్న కోడెలను సమర్పించడంతో ఇబ్బంది తప్పడంలేదు. సువిశాలమైన ప్రదేశంలో గోశాల నిర్మాణం చేపడతాం. ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాలోని మొయినాబాద్ లో నిర్మించే గోషాల తరహాలో వేములవాడ లో విశాలమైన గోషాల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు. కోడె మొక్కు భక్తుల విశ్వాసానికి నమ్మకానికి ప్రతీక. రాజన్న ఆలయం,కోడెల పై రాజకీయం చేయడం మానుకోవాలి. భవిష్యత్తులో గోశాలకు సంబంధించి ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. కోడెలను రైతులకు అందజేయడం జరుగుతోంది. మొదటి దశలో సుమారు 1000 కోడెలను రైతులకు పంపిణీ చేయడం జరిగింది. భక్తుల విశ్వాసాన్ని నమ్మకాన్ని కాపాడుతాం. గోశాలలో జరిగే వాటిపై భక్తులు, ఇతరులు ఎలాంటి అపోహలు పెట్టుకోకుడదు. భక్తులు సమర్పించిన కోడెలలో కొన్నింటికి లంపీ స్కిన్ వ్యాధి ఉండడంతో ఇతర కోడేలకు వ్యాపించినట్లు అధికారులు గుర్తించారు. భక్తులు సమర్పించే నూతన కోడెలను పది రోజుల పాటు క్వారంటెన్ లో పెట్టి తరవాత మిగితా వాటితో కలిపేలా చర్యలు వుంటాయి. రాబోవు రోజుల్లో సువిశాలమైన అత్యాధునిక గోశాల నిర్మాణానికి చర్యలు చేపడతాం. రాజన్న భక్తులకు శీఘ్రదర్శనం కల్పించే విధంగా ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం. భక్తుల విశ్వాసానికి ప్రతీక అయిన కోడెల అంశాన్ని రాజకీయాలను చేయడం మానుకోవాలి. మీరు ఏమైనా సూచనలు సలహాలు ఇస్తే వాటిని స్వీకరించి ముందుకు పోతాం. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# వరంగల్ మహాకాళి ఆలయానికి మహర్దశ

వరంగల్, జూన్ 5, (వాయిస్ టుడే) వరంగల్‌లోని చారిత్రక శ్రీ భద్రకాళి దేవాలయాన్ని గొప్ప క్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని రాష్ట్ర దేవాదాయ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఇందులో భాగంగా రూ.20 కోట్లతో ఆలయానికి నాలుగు వైపులా రాజగోపురాలు నిర్మిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. బుధవారం భద్రకాళి వేద విద్యాలయం నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా మంత్రి ఈ విషయాలు వెల్లడించారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని ఆలయాలను అభివృద్ధి చేస్తామని, కేంద్ర, రాష్ట్ర పురావస్తు శాఖ పరిధిలో ఉన్న దేవాలయాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆమె పేర్కొన్నారు. కొత్తగా 14 ఆలయాలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఇప్పటికే రూ.30 కోట్లతో భద్రకాళి ఆలయం చుట్టూ మాడవీధుల నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. దేవాదాయశాఖ స్థలంలో ఆలయ సంబంధిత పనులు చేపడుతుంటే అభ్యంతరాలు తెలపడం సరికాదన్నారు. అంతకుముందు, ప్రధానార్చకుడు శేషు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.వరంగల్ నగరానికి వాయువ్య దిశలో ఉన్న భద్రకాళి దేవాలయం కాకతీయ రాజుల కాలంలో నిర్మించిన పురాతన, శక్తివంతమైన ఆలయాల్లో ఒకటి. సుమారు 625 %ూూ%లో చాళుక్యులచే నిర్మించబడి ఆ తర్వాత కాకతీయ చక్రవర్తులు దీనిని పునరుద్ధరించారని చరిత్రకారులు పేర్కొంటారు. ఈ ఆలయంలో కొలువైన భద్రకాళి అమ్మవారు ఉగ్రరూపంలో దర్శనమిస్తారు. అమ్మవారి విగ్రహం అద్భుతమైన శిల్పకళతో చెక్కబడిన ఏకశిలారూపం. ఆలయం పక్కన ఉన్న భద్రకాళి చెరువు ఆలయ ప్రాముఖ్యతను మరింత పెంచుతుంది. ఈ చెరువు కాకతీయుల కాలంలో వ్యవసాయానికి, తాగునీటికి ప్రధాన వనరుగా ఉండేది. ఈ ఆలయం రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా భక్తులను ఆకర్షిస్తుంది. దేవీ శరన్నవరాత్రులు, దసరా వంటి పండుగలకు ఇక్కడ ప్రత్యేక పూజలు, ఉత్సవాలు జరుగుతాయి. వేలాది మంది భక్తులు ఆలయాన్ని సందర్శించి అమ్మవారి ఆశీస్సులు పొందుతారు. ప్రధాని మోదీ సహా.. పలువురు ప్రముఖులు ఈ ఆలయాన్ని సందర్శించారు. ఈ ఆలయం కాకతీయ వైభవాన్ని, నిర్మాణ శైలిని ప్రతిబింబిస్తుంది.

## నావికాదళం సబ్ లెఫ్టినెంట్ అధికారిగా ఖమ్మం వాసి



ఖమ్మం , జూన్ 5 ( వాయిస్ టుడే ) : స్థానిక శుక్రవార్ పేటకు చెందిన మహ్మద్ అబూబకర్ రెండు రోజుల క్రితం భారత నావికా దళంలో సబ్ లెఫ్టినెంట్ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు . కృషి పట్టుదల తో ఉన్నత శిఖరానికి అదిరోహించిన అబూబకర్. అతడి తండ్రి గౌస్ వృత్తిరీత్యా ప్రైవేట్ ఎలక్ట్రిషన్. అబూబకర్ పదో తరగతి వరకు ఖమ్మం నగరంలోని ఆక్స్ ఫోర్డ్ స్కూల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి , ఇంటర్మీడియట్ విఖారబాదులో గల హైదరాబాద్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సెన్స్ కాలేజ్ లో చదివి , అనంతరం ఇంజనీరింగ్ హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ముఫకంజా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (ఎంజేసీఈటీ) నుండి 2022 సివిల్ ఇంజనీరింగ్ లో ఉత్తీర్ణత సాధించారు. అటు చదువుతోపాటు క్రీడల్లోనూ అబూబకర్ తనదైన ప్రతిభను చూపించారు. ఆటలన్న పోటీలన్న ముందుండేవాడు .అదే తత్వం అతన్ని లక్ష్యాన్ని చేరుకునేలా చేసింది.

అబూబకర్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డ్ (ఎస్ ఎస్ బి) లో అర్హత సాధించారు. కేరళలోని ఎజిమ లలోని ఇండియన్ నావల్ అకాడమీలో కఠిన మైన శిక్షణ పొందారు. ఈ సంవత్సరం మే 31న పాసింగ్ అవుట్ పెరేడ్ లో పాల్గొన్న ఆయన నావికాదళంలో అధికారిగా చేరారు.అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి అవసరమైన కఠోర శ్రమ , ఒకవైపు చదువుతో పాటు మరోవైపు క్రీడల్లోనూ రాణించడం వల్లనే తనకు ఈ అవకాశం లభించిందని అబూబకర్ పేర్కొన్నారు .తన జీవిత ప్రస్థానంలో స్కూలు , కళాశాల యాజమాన్యాల ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. అదేవిధంగా తన ఎదుగుదల , అనుకున్న లక్ష్యం చేరుకునే విషయంలో తల్లిదండ్రులు తనకు మార్గదర్శకులుగా వ్యవహరించారని తెలిపారు. జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానిని సాధించేందుకు అనుక్షణం కృషి పట్టుదలతో శ్రమిస్తే అనుకున్నది సాధించ గలం అన్నారు .యువత సైతం తన ఆలోచనలను సుసాధ్యం చేసుకోవడానికి అవసరమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా అబూబకర్ కు తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులు,బంధువులు, మిత్రులు, స్నేహితులు కృతజ్ఞతలతో కూడిన అభినందనలు తెలియజేశారు.




## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి

ఖమ్మం , జూన్ 5 ( వాయిస్ టుడే): పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని, పర్యావరణంపై అవగాహన పెంచుకోవాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి అన్నారు. గురువారం కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణంతో పాటు వన్యప్రాణుల సంరక్షణపైనా అవగాహన ఉండాలన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవములో భాగంగా గురువారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులు పర్యావరణం పట్ల బాధ్యత కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు పర్యావరణ విజ్ఞానం పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. వెంకటేశ్వర రెడ్డి,ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. రమేష్ ఇతర అధ్యాపక బృందం అధ్యాపకేతర విద్యార్థులు పాల్గొన్నారు



## గ్రామీణ క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సహం అందించాలి

**బిబిస్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ అజీమ్..**

**బిబిబిముగిసిన సిపిఎల్ మూడు విజేతలకు బహుమతులు**

వాయిస్ టుడే వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్లా: చందుర్తి:::: గ్రామీణ క్రీడలకు, క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలని చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజీమ్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో మూడు రోజులుగా జరుగుతున్న %జూూ% సీజన్ త్రీ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అజీమ్ హాజరై గెలుపొందిన జట్లకు బహుమతులను అందజేశారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, ప్రతీఒక్కరు క్రీడల్లో పాల్గొనాలన్నారు,,తద్వారా శారీరకంగా దృఢంగా ఉండటానికి క్రీడలు దోహదపడుతుందన్నారు.. గత కొన్ని ఏళ్లుగా గ్రామీణ ప్రాంతాలలో క్రీడా స్టేడియాలు ఏర్పాటు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైతున్నాయని అన్నారు.. అనంతరం బహుమతుల దాత మద్రి రమేష్ , నిర్వాహకులు గుగ్గిళ్ళ సాగర్ ను ఆయన అభినందించారు.. ఈ కార్యక్రమంలో... నిర్వాహకులు , క్రీడాకారులు, పాల్గొన్నారు..